



# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక


దీపావళి శుభాకాంక్షలు

దీపావళి పండుగ సందర్భంగా ఈ రోజు మన కార్యాలయానికి సెలవు.. రేపు సంచిక వెలుబడదు..


సూర్యాపేట | గురువారం | 31-10-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 270 | పేజీలు: 4 | వెల: రూ.1/-










## దీపావళికి స్వీట్లు తినిపించుకున్న
# చైనా-భారత సైన్యం



తూర్పు లడఖ్‌లోని డెమ్‌చోక్, డెప్సాంగ్ మైదానాలలో చైనా - భారత్ మధ్య రెండు సంఘర్షణ పాయింట్ల వద్ద దళాలను ఉపసంహరించుకునే ప్రక్రియ పూర్తయింది.

సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకునే దిశలో భారత్-చైనా ముందడుగు వేశాయి. %బూజ% దగ్గర గస్తీపై ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ క్రమంలోనే తూర్పు లడఖ్‌లో ఇప్పుడు బలగాల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయింది. దీపావళి సందర్భంగా గురువారం(అక్టోబర్ 30) ఇరు సేనల నుంచి ఒకరికొకరు మిఠాయిలు పంచుకున్నారు. ఆర్మీ నుండి అందిన సమాచారం ప్రకారం, భారత్, చైనా మధ్య ఒక ముఖ్యమైన ఒప్పందం తర్వాత ఇది ప్రారంభమైంది.

సైన్యం ఉపసంహరణ తర్వాత ఇప్పుడు వెరిఫికేషన్‌కు సంబంధించిన పనులు జరుగుతున్నాయని ఆర్మీ వర్గాలు చెబుతున్నాయి. రెండు సైన్యాల గ్రౌండ్ కమాండర్ల మధ్య పెట్రోలింగ్ విధివిధానాలు ఇంకా నిర్ణయించలేదు. చర్చల ప్రక్రియ పూర్తయిన తర్వాత, స్థానిక కమాండర్ స్థాయిలో చర్చలు ప్రారంభమవుతాయి. ఈ ప్రక్రియ ప్రస్తుతం చివరి దశకు చేరుకుందని ఆర్మీ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. రెండు దేశాల మధ్య ఒప్పందానికి సంబంధించిన రూపురేఖలు సిద్ధమవుతున్నాయి. మొదట దౌత్య స్థాయిలో ఇరుపక్షాలు సంతకం చేశాయి. తరువాత చైనా, భారత్ సైనిక అధికారుల మధ్య సైనిక స్థాయి చర్చలు ప్రారంభమయ్యాయి. గత వారం కార్ప్స్ కమాండర్ స్థాయిలో చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా రెండు దేశాల ఒప్పందం ప్రత్యేకతలు ఖరారు చేశారు

ఇరువర్గాల మధ్య ఒప్పందం కుదిరిన తర్వాత ఉపసంహరణ ప్రక్రియను ఇరువర్గాలు ప్రారంభించాయి. భారత సైనికులు తమ పరికరాలను తిరిగి తీసుకురావడం ప్రారంభించారు. తూర్పు లడఖ్‌లోని లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (%బూజ%)పై ఒప్పందం తర్వాత ఈ ప్రక్రియ ప్రారంభమైంది. పెట్రోలింగ్, బలగాల ఉపసంహరణపై ఇరు దేశాల మధ్య ఒప్పందాలు జరిగాయి. గత నాలుగేళ్లుగా ఇరు దేశాల మధ్య ప్రతిష్టంభన నెలకొంది. ఈ ఒప్పందం తర్వాత, ప్రతిష్టంభనను ముగించడంలో పెద్ద విజయం సాధించాయి.

2020 జూన్‌లో గాల్వన్ వ్యాలీలో చైనా, భారతదేశ సైనికుల మధ్య ఘర్షణ జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘర్షణ తర్వాత భారత్, చైనాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. గాల్వన్‌లో ఇరుపక్షాల మధ్య జరిగిన సైనిక ఘర్షణలు ఇటీవలి కాలంలో అత్యంత తీవ్రమైనవి. ఆర్మీ అధికారి ప్రకారం, రెండు దేశాల సైన్యాల మధ్య ప్రాంతాల పరిస్థితి, పెట్రోలింగ్ ఏప్రిల్ 2025 లోపు సాధారణ పరిస్థితికి తిరిగి వస్తుందని భావిస్తున్నారు.











# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక



**దీపావళి శుభాకాంక్షలు**

దీపావళి పండుగ సందర్భంగా ఈ రోజు మన కార్యాలయానికి సెలవు.. రేపు సంచిక వెలుబడదు..



సూర్యాపేట | గురువారం | 31-10-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 270 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# గాంధీ కుటుంబం మాట.... ఇస్తే నెరవేర్చి తీరుతుంది

## కుల గణనపై అవగాహన సమావేశంలో రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్,అక్టోబర్30,(నిజం చెపుతాం) తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి గాంధీ కుటుంబంపై పొగడ్తల వర్షం కురిపించారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే హరిహరాదులు అడ్డు వచ్చినా అది నెరవేర్చి తీరుతుందని వ్యాఖ్యానించారు. గాంధీ కుటుంబం హామీ ఇస్తే అది వంద శాతం నెరవేరుతుందని, మాట ఇచ్చాక మరో చర్చకు తావుండదని అన్నారు. చర్చకు అవకాశం ఇచ్చారంటే వారు కాంగ్రెస్ పార్టీ ద్రోహులేనని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నో దశాబ్దాల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చి సోనియా గాంధీ సఫలీకృతం అయ్యారని, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా జనాలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని కొనియాడారు. తామంతా మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టే వారసులమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ కండువా కప్పుకున్న ప్రతి ఒక్కరిపైనా ఉందని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.పార్టీ అజెండాతోనే ప్రజల్లోకి వెళ్లామని, పార్టీ విధానాన్ని అమలు చేయడమే ప్రభుత్వ విధానమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తనకంటూ ప్రత్యేక గుర్తింపు ఏమీ లేదని, కాంగ్రెస్ పార్టీనే గుర్తింపు ఇచ్చిందని అన్నారు. అందరూ కష్టపడితేనే తనకు సీఎం బాధ్యత వచ్చిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బాధ్యతగా పని చేస్తే కృషికి తగ్గ ఫలితం లభిస్తుందని పార్టీ శ్రేణులకు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని ఆచరించే క్రమంలో అభ్యంతరకరంగా వ్యవహరించిన ఎవరినైనా పార్టీ క్షమించబోదని హెచ్చరించారు. పని చేయాల్సిన బాధ్యత అధికారులపై కూడా ఉన్నప్పటికీ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు కూడా ప్రతీ క్షణం సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు గాంధీ భవన్‌లో బుధవారం జరిగిన కుల గణనపై అవగాహన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడారు.

**తెలంగాణ నుంచే మోదీపై యుద్ధం..**

**నవంబర్ 31లోగా రాష్ట్రంలో కులగణన పూర్తి చేసి భవిష్యత్ యుద్ధానికి సిద్ధం కావాలని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కుల గణనపై తెలంగాణ మోడల్ రాహుల్ గాంధీని ప్రధానిని చేసేలా ఉంటుందని సీఎం రేవంత్ విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచే ప్రధాని మోదీపై యుద్ధం ప్రకటించాలని అన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక సామాజిక, ఆర్థిక, రాజకీయ కులగణన చేస్తామని సెప్టెంబర్ 17న తుక్కుగూడ సభలో సోనియాగాంధీ కూడా ప్రజలకు మాటిచ్చారని ప్రస్తావించారు. కుల గణనపై సమన్వయం చేసుకునేందుకు వీలుగా 33 జిల్లాలకు 33 మంది పరిశీలకులను నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా సూచించారు.**

- సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు
- గాంధీ కుటుంబం హామీ శిలాశాసనమేనని వ్యాఖ్య
- అందరూ కష్టపడితేనే తనకు ఈ బాధ్యత వచ్చిందన్న సీఎం

# నువ్వా కేసీఆర్ పేరును తుడిచేది..



హైదరాబాద్,అక్టోబర్30,(నిజం చెపుతాం) తెలంగాణ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. బీఆర్ఎస్ లక్ష్యంగా రేవంత్ తాజాగా చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. మూసీ విషయంలోనూ రేవంత్ తన వైఖరి తేల్చి చెప్పారు.ఇదే సమయంలో కేసీఆర్ ను మర్చిపోయేలా చేసానని చెప్పుకొచ్చారు. దీని పైన ఇప్పుడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. రేవంత్ ను కార్నర్ చేసారు. కేసీఆర్ తెలంగాణకు ఊపిరి పోసారని పేర్కొన్నారు.తాను కేసీఆర్ ను ప్రజలు మర్చిపోయేలా చేసానని రేవంత్ చేసిన వ్యాఖ్యల పైన కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. ఎక్స్ ద్వారా రేవంత్ కు ప్రశ్నలు సంధించారు. చిట్టి నాయుడు.. నువ్వా కేసీఆర్ పేరును తుడిచేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ చరిత కేసీఆర్ అని చెప్పారు. నువ్వు చెప్పులు మోసిన నాడు ఆయన ఉద్యమానికి ఊపిరి పోశాడని తెలిపారు. నువ్వు పదవుల కోసం పరితపిస్తున్న నాడు, ఆయన ఉన్న పదవిని తృణప్రాయంగా వదిలేసాడని పేర్కొన్నారు. నువ్వు ఉద్యమకారుల మీద గన్ను ఎక్కుపెట్టిన నాడు.. ఆయన ఉద్యమానికి తన ప్రాణాన్ని పణంగా పెట్టారని చెప్పుకొచ్చారు.సీఎం రేవంత్ ను ఉద్దేశించి.. నువ్వు సాధించుకున్న తెలంగాణను సంపెటందుకు బ్యాగులు మోస్తున్ననాడు, ఆయన తెలంగాణ భవిష్యత్ కు ఊపిరి పోశాడని ఎక్స్ వేదికగా కేటీఆర్ విమర్శలు గుప్పించారు. తాజాగా రేవంత్ తన లక్ష్యం గురించి వివరించారు. తనకు గేమ్ ప్లాన్ పైన పూర్తి స్పష్టత ఉందన్నారు.రాజకీయంగా నష్టం జరిగినా ప్రజలకు చేయాలనుకున్న మేలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్, కా ళేశ్వరం, విద్యుత్తు కొనుగోళ్లపై విచారణ జరుగుతున్నదని, విచారణ సమయంలో కక్ష సాధింపులు ఉండబోవని, దర్యాప్తు సంస్థల నివేదికల ఆధారంగానే చర్యలు ఉంటాయని తేల్చి చెప్పారు. ఫోన్ ట్యా పింగ్ నిందితుల పాస్‌పోర్ట్ రద్దయిందని, కాబట్టి అనధికారికంగా విదేశాల్లో ఉండలేరని చెప్పారు. తనది చిన్న వయసని, రాజకీయంగా ఇంకా భవిష్యత్తు ఉందని ప్రజాస్వామ్యబద్ధంగానే వ్యవహరిస్తానని వివరించారు.

# రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం..

**- సచివాలయంలో సెక్యూరిటీ మార్పు..**



హైదరాబాద్,అక్టోబర్30,(నిజం చెపుతాం) రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో బందోబస్తు నిర్వహిస్తున్న సెక్యూరిటీ మార్చుతూ నిర్ణయం తీసుకుంది.ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసింది. సచివాలయ భద్రత బాధ్యతలను (టీజీఎస్పీ) ప్రత్యేక పోలీస్ విభాగం స్థానం నుంచి టీజీఎస్పీఎఫ్‌కు మార్చారు.తెలంగాణలో ఏక్ స్టేట్-ఏక్ పోలీస్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా బెటాలియన్ కానిస్టేబుళ్లు గత కొన్ని రోజులుగా ఆందోళనలు చేస్తున్న విషయం తెలిసిందే.బెటాలియన్ కానిస్టేబుళు నిరసనలతో ఇంటెలిజెన్స్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ నేపథ్యంలోనే ఇంటెలిజెన్స్ హెచ్చరికల జారీ చేసింది. అందుకే సచివాలయంలో భద్రతను మార్చారు. ఇందుకు సంబంధించి అక్టోబర్ 30న రాష్ట్ర డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. అటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డ ఇంటి వద్ద కూడా ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నారు. కొద్ది రోజుల క్రితం బెటాలియన్ కానిస్టేబుళ్లకు మద్దతుగా వారి కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. వద్దని ఉన్నతాధికారులు వారించినా వారు పట్టించుకోలేదు.ఆందోళనకు కారణమైన పలువురు టీజీఎస్పీ పోలీసులను సర్వీస్ నుంచి తొలగించింది. తొలగించిన వారిలో వారిలో మూడో బెటాలియన్ కు చెందిన కానిస్టేబుల్ రవి కుమార్, ఆరో బెటాలియన్ కు చెందిన కానిస్టేబుల్ భూషణ్ రావు, 12 వ బెటాలియన్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ రామకృష్ణ, కానిస్టేబుల్ ఎస్ కే షఫీ. 17వ బెటాలియన్ కు చెందిన ఏఆర్ఎస్సై సాయిరామ్, కానిస్టేబుళ్లు లక్ష్మీ నారాయణ, కరుణాకర్ రెడ్డి, వంశీ, అశోక్ , శ్రీనివాస్ ఉన్నారు. కొందరిని సస్పెండ్ కూడా చేశారు. 39 మందిని సస్పెండ్ చేశారు.దీంతో టీజీఎస్పీ పోలీసులు వెనక్కి తగ్గారు. టీజీఎస్పీ పోలీసులు విధుల్లో చేరినప్పుడే ఈ విభాగం గురించి వారికి తెలుసని.. నచ్చకపోతే అప్పుడే రావొద్దు కదా.. టీజీఎస్పీ గురించి తెలిసి.. చేరి ఇప్పుడు ఏక్ పోలీస్ విధానం అమలు చేయడం సాధ్యం కాదన్నారు.




# తెలంగాణ... గ్రూప్ 3 షెడ్యూల్ విడుదల

## నవంబర్ 10 నుంచి హాల్ టికెట్లు

హైదరాబాద్,అక్టోబర్30,(నిజం చెపుతాం) తెలంగాణ గ్రూప్-3 అభ్యర్థులకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక అప్‌డేట్ ఇచ్చింది. నవంబర్ 17, 18 తేదీల్లో ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన టీజీపీఎస్సీ..తాజాగా పూర్తి షెడ్యూల్ విడుదల చేసింది. రెండు సెషన్లలో ఈ పరీక్ష నిర్వహించనుంది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్ 1, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్ 2 నిర్వహించనున్నారు.నవంబర్ 18న పేపర్ 3 పరీక్షను ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారు. కాగా, గ్రూప్ 3 పరీక్ష మొదటి సెషన్‌కు ఉదయం 8.30 గంటల నుంచి, రెండో సెషన్‌కు మధ్యాహ్నం 1.30 గంటల లోపే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తారు.ఉదయం సెషన్‌లో 9.30 గంటలకు, మధ్యాహ్నం సెషన్‌లో 2.30 గంటలకు గేట్లు మూసివేస్తామని.. ఆ తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ లోనికి అనుమతించబోమని అధికారులు తేల్చి చెప్పారు. ఇక, నవంబర్ 10న హాల్ టికెట్లు అందుబాటులోకి రానున్నాయి.సెలక్షన్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అభ్యర్థులు తమ హాల్ టికెట్లను, క్వశ్చన్ పేపర్లు జాగ్రత్త చేసుకోవాలని టీజీపీఎస్సీ సూచించింది. డూప్లికేట్ హాల్ టికెట్లను తర్వాత జారీ చేయబోమని స్పష్టం చేసింది. తెలంగాణలో దాదాపు 1380కిపైగా గ్రూప్-3 పోస్టులకు 5.36 లక్షల మందికిపైగా దరఖాస్తులు చేసుకున్నారు.గ్రూప్ 3 పరీక్షలో మొత్తం 3 పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్‌కు 150 మార్కుల చొప్పున 450 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రతి పేపరుకు రాయడానికి రెండున్నర గంటల సమయం ఉంటుంది. ఈ పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన అభ్యర్థులను ఎంపిక చేయనున్నారు. ఇంటర్వ్యూ ఉండదు. వ్రాత పరీక్షలను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో నిర్వహిస్తారు.

# మూసీ సుందరీకరణకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదు...

## రేవంత్ రెడ్డి తన కుర్చీని కాపాడుకోవాలని సూచించిన హరీశ్ రావు

- పక్కనున్న వాళ్లు తనను ఫినిష్ చేయకుండా రేవంత్ రెడ్డి జాగ్రత్త పడాలి
- రియల్ ఎస్టేట్ వ్యాపారానికి, పేదల ఇళ్ల కూల్చివేతకు వ్యతిరేకమన్న హరీశ్ రావు



హైదరాబాద్,అక్టోబర్30,(నిజం చెపుతాం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు తన కుర్చీని కాపాడుకోవాలని... పక్కనున్న వాళ్లు తనను ఫినిష్ (రాజకీయంగా) చేయకుండా జాగ్రత్తపడాలని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు సూచించారు. తనను దించేయకుండా ఆయన అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని, కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారానికి, పేదల ఇళ్ల కూల్చివేతకు వ్యతిరేకమన్నారు.మల్లన్న సాగర్ నిర్వాసితుల కాలనీని చూస్తే రాజమౌళి సినిమాను తలపిస్తుందన్నారు. మూసీ పరీవాహక బాధితులకు మల్లన్న సాగర్ బాధితులకు మించిన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గచ్చిబౌలి భూముల్లో ఇళ్లు కట్టివ్వాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు పాదయాత్రకు సిద్ధమని, హైదరాబాద్ నుంచి వాడపల్లి వరకు పాదయాత్ర చేద్దామని, అయితే రేవంత్ రెడ్డి సెక్యూరిటీ లేకుండా రావాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ పెట్టిన భిక్షతోనే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తమను డీల్ చేయడం పక్కన పెట్టి తన కుర్చీని కాపాడుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడాదైనా ఆరు మంత్రి పదవులు నింపలేకపోయారని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీకి వంద సీట్లు ఖాయమన్నారు.




# తెలంగాణలో మయోనైజ్‌పై నిషేధం

హైదరాబాద్,అక్టోబర్30,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఆహార ప్రియులు ఎంతో ఇష్టంగా తినే మయోనైజ్‌పై నిషేధం విధించింది. ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులతో సమీక్ష అనంతరం వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ నిర్షయం తీసుకున్నారు.ఈ మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేయనున్నారు.తెలంగాణలో హోటళ్లు, ఫుడ్ స్టాళ్లలో తరచూ తనిఖీలు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. రాష్ట్రంలో కొత్తగా 3 ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్‌లు, 5 మొబైల్ ఫుడ్ సేఫ్టీ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. మయోనైజ్ కల్తీ ఆహారం తీసుకుని పలువురు అనారోగ్యానికి గురికావడంతోపాటు ఒకరు మృతి చెందిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.మయోనైజ్ ను ఎక్కువగా.. మండి బిర్యానీ, కబాబ్‌లు, పిజ్జాలు, బర్గర్లు, శాండివిచ్‌లు, ఇతరత్రా ఆహార పదార్థాల్లో చెట్నీలా వేసుకుని తింటారు. ఇటీవల జరుగుతున్న వరుస ఘటనలతో బల్దియా ఆహార కల్తీ నియంత్రణ విభాగం అప్రమత్తమైంది. ఎన్నిసార్లు చెప్పినా హోటళ్లు తీరు మార్చుకోవడం లేదని ప్రభుత్వానికి లేఖ రాసింది. ఆ పదార్థాన్ని నిషేధించేందుకు అనుమతి కోరింది. ఈ క్రమంలో సమీక్ష జరిపిన అనంతరం మయోనైజ్‌పై నిషేధం విధించారుమయోనైజ్ తీసుకోవడం వల్ల ఇటీవల కాలంలో చాలా మంది అస్వస్థతకు గురయ్యారు. బంజారాహిల్స్‌లోని నందినగర్, సింగాడకుంట బస్తీ, గౌరిశంకర్ కాలనీలలో గత శుక్రవారం సంత జరిగింది. అక్కడ ఏర్పాటు చేసిన ఢిల్లా హాట్ మోమోస్ స్టాల్‌లో విక్రయించిన మాంసాహార మోమోస్, వాటితోపాటు ఇచ్చిన మయోనైజ్, చట్నీని బస్తీకి చెందిన రేష్మబేగం, ఆమె పిల్లలు రుమ్షా, రఫియా తిన్నారు. అదేరోజు రాత్రి ఈ ముగ్గురికీ వాంతులు, విరేచనాలు అయ్యాయి.

## వాత్సల్య ఇన్స్టిట్యూట్ అఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ విద్యార్థుల స్వాగత వేడుకలు..




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 30(నిజం చెపుతాం)

పాలిటెక్నిక్ మొదటి సంవత్సర విద్యార్థులకు స్వాగత వేడుకలను సీనియర్ విద్యార్థులు నిర్వహించారు. వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజి పాలిటెక్నిక్ విద్యార్థుల స్వాగత వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్,కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ...మా కళాశాల విద్యార్థులకు కోర్సు పూర్తయిన వెంటనే క్యాంపస్ ప్లేస్మెంట్, ప్రాంగణ ఎంపికలు ప్రతి సంవత్సరం జరుగుతాయని, ఏ ఒక్క విద్యార్థి ఉద్యోగం సాధించలేదని నిరుత్సాహం ఉండదని అన్నారు.వాత్సల్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ బి.వెంకట్ రెడ్డి,అకాడమిక్ ఇంచార్జ్ గొల్లెపల్లి సురేష్, ఇంజనీరింగ్ కళాశాల ఇంచార్జ్ కక్కెర్ల రామకృష్ణ,గోగురి వెంకటేష్,సరుగు కరుణాకర్,బేతాళ నర్మద,గోధుమల ప్రతిభ, మధిర పరమేశ్వరి, రామాంజనేయులు,కొంక రేఖ,బత్తిని నర్మద,శృతి వాత్సల్య ఫార్మసీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ సురేందర్ రెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్ సునీల్ నాన్ టీచింగ్ స్టాఫ్ స్నాపిక,కావ్య,కల్పన, గోపాలకృష్ణ,శంకర్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు వెంటనే చేపట్టాలి



కనీస మద్దతు ధర 10 వేల రూపాయలు ఇవ్వాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 30(నిజం చెపుతాం)

జిల్లా వ్యాప్తంగా సీసీఐ కేంద్రాలు ఏర్పాటు చేసి పత్తి కొనుగోలు వెంటనే చేపట్టాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బుధవారం భువనగిరి మండల పరిధిలోని చీమలకొండూరు గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ్మా,మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,శాఖ కార్యదర్శి బోడ ఆంజనేయులు మరియు రైతులతో కలిసి నర్సింహ రైతుల ఇళ్లల్లో తీసుకొచ్చిన పత్తిని పరిశీలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ...ఒక్కొక్క రైతు ఎకరానికి 40 నుంచి 45 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి ప్రకృతి వైపరీత్యాలకు అడ్డుగా నిలిచి చేతికొచ్చిన పంటను అమ్ముకుందామంటే కొనుగోలు కేంద్రాలు లేక అప్పులు ఎక్కువై దళారులను ఆశ్రయించవలసిన పరిస్థితి ఏర్పడి అడ్డుకి పావు షేరు అన్న చందంగా పత్తిని రైతులు అమ్ముకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ్మా, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య పాల్గొని మాట్లాడగా ఇంకా సిపిఎం శాఖ కార్యదర్శి బొడ ఆంజనేయులు, పార్టీ సభ్యులు రాగుల పోశయ్య,రాగుల కిష్టయ్య, గ్రామ రైతులు పల్లెర్ల బాలస్వామి,కర్కి బాలరాజు,వడ్డబోయిన సత్తయ్య,ఇక్కిరి సోమలు,మంగ శ్రీశైలం, డప్పు కిష్టయ్య,ఎక్కిరి పర్వతాలు,పసుల ఇన్ సెంట్,మంగ సత్తయ్య, మాదాని ప్రసాద్,మంగ సాయిలు,కర్కి బాలయ్య,కర్కి శంకర్, పల్లెర్ల జమాల్,కావలి చంద్రయ్య,రాగుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకున్న కర్రె ప్రవీణ్



యాదగిరిగుట్ట,అక్టోబర్30 (నిజంచెపుతాం)

బీజేపీ యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ జన్మదినం సందర్భంగా. బుధవారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల మధ్య జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. మహిళ కార్మికులకు పాతగుండ్ల పల్లి హనుమాన్ దేవాలయం వద్ద చీరలు పంపిణీ చేశారు.సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ పట్టణాన్ని శుభ్రంగా,స్వచ్ఛంగా ఉంచుతున్నటువంటి పారిశుద్ధ కార్మికులకు చీరలు అందజేయడం వారి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల చంద్రమౌళి,కర్రె శ్యామ్,బోడ బుచ్చిబాబు,సుదగాని శివ,పల్లెపాటి మహేష్,శివరాత్రి శ్రీశైలం,వంశీ,అనిల్,సందే ప్రవీణ్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 30,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాల గూడెం గ్రామ వాస్తవ్యులకు

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ చెక్కులు కరంటోత్ దేవేందర్ 60,000,అరవై వేల రూపాయలువిరభ్రమం కిరణ్ కుమార్ 33000,ముప్పై మూడు వేల రూపాయలు ఐఎన్టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ప్రజ్ఞ నాయక్ చేతుల మీదుగా,పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కరంటోత్ రాజేందర్ రాఠోడ్,మాజీ సర్పంచ్ సరిపల్లి శైలజ సత్యనారాయణ, పేరుమల్ల క్రాంతి,ఈద శంకరయ్య,పేరుమల్ల మహేష్, సరిపల్లి యాదయ్య,బురుగు అంజయ్య,కడ్తలా నర్సింహ్మా, తదితరులు,పాల్గొన్నారు.

## కుటుంబ సర్వే పై శిక్షణ కార్యక్రమం



రాజాపేట,అక్టోబర్30(నిజంచెపుతాం)

రాజాపేట రైతు వేదికలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) పై ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్లకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఇంటింటికి సర్వే ఏవిధంగా చేయాలనే శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో,ఎంపీఓ,ఏ.ఎస్.ఓ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## నూతన జాయింట్ కలెక్టర్ ని కలిసిన రేషన్ డీలర్ల సంఘం నాయకులు



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 30,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న వీరారెడ్డి ని యాదాద్రిభువనగిరి జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎలగల రాజయ్య, ఆధ్వర్యంలో జిల్లా డీఎస్ఓ,ఎస్ ఓ సమక్షంలో శాలువాతో సన్మానించి యాదాద్రి లక్ష్మీ నరసింహ్మా స్వామి ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుల శంకర్,రాష్ట్ర కార్యదర్శి రేపాక రమేష్,లు రేషన్ డీలర్లుకి ఐఎంజి గోదాముల నుండి వచ్చే బియ్యం తూకం తక్కువ గా రావడంతో డీలర్లు నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఇందుకు సానుకూలంగా స్పందించి డీలర్లకు తగు న్యాయం చేయిస్తానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్,కోశాధికారి ఉమా దర్శన్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు గోస్కొండ సంజీవరావు,సరస్వతి, నర్సిరెడ్డి,రాజపేట మండల అధ్యక్షులు పోచయ్య,భువనగిరి మండల ఉపాధ్యక్షులు మల్లేష్,ప్రధాన కార్యదర్శి కూరాకుల శ్రీనివాస్,కార్యవర్గ సభ్యులు నిమ్మల రమేష్,డీలర్లు ఆకుల శ్రీనివాస్,ఎలుగల శివ,బాలు నాయక్,తదితరులు, పాల్గొన్నారు.

## విద్యార్థుల పెండింగ్ ఉపకార వేతనాలను విడుదల చేయాలి.




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 30(నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియా రాజు అన్నారు.బుధవారం పట్టణ కేంద్రంలోని ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో 8 వేల కోట్ల పెండింగ్ ఉపకార వేతనాలు ఉన్నాయని తెలియజేశారు.గత ప్రభుత్వంలో విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిన అదే పద్ధతిని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని అన్నారు. విద్యార్థులు విద్యార్థులు రోడ్లపైకి వచ్చి పోరాటాలు చేస్తున్న ప్రభుత్వం స్పందించకుండా మౌనం ఎందుకు వహిస్తుందో తెలుపాలని కోరారు. ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యం జిల్లా అధ్యక్షుల సింగన బోయిన మల్లేశం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నరసింహ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అన్నం పట్ల కృష్ణ, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి వనం రాజు,పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు,డివైఎఫ్ఐ నాయకులు ఎండి.సలీం, కళాశాల ప్రిన్సిపాల్ కొలను శ్రవణ్ రెడ్డి, పరశురాం,యాకూబ్, సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఈర్ల రాహుల్,సతీష్,చింటూ, జీవన్,రజిని,మమత మాధవి,సౌందర్య పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ అనేది నూతన జీవితానికి పునాది కార్యనిర్వాహణాధికారి- కే.మనోహర్



చౌటుప్పల్ లోని ఇరిగేషన్ శాఖ సబ్ డివిజన్ 12 లో ఆఫీస్ సబార్డినేట్ డి. సుశీలకు ఉద్యోగ విరమణ కార్యక్రమంను తోటి సిబ్బంది స్థానిక వివిఆర్ రెస్టారెంట్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్యనిర్వాహణాధికారి కె.మనోహర్ హాజరై ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ అనేది మరో జీవితమని,ఉద్యోగిగా సహచర ఉద్యోగస్తులతో గడిపిన కాలం ఎక్కువ కాలమని,ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో గడపాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఈ లు ఇందిర ఉషశ్రీ,రాజవర్ధన్ రెడ్డి,ఏఈ రాజేశ్వరి,సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్,జూనియర్ అసిస్టెంట్ వినీత్,రహీం,రమ,ఆఫీస్ సభార్డినేట్స్ ఎండి లతీఫ్,శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## అర్హులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



మునుగోడు అక్టోబర్ 30 (నిజం న్యూస్):

మునుగోడు మండలంలోని ఉకోండి గ్రామపంచాయతీ పరిధిలో మునుగోడు శాసనసభ్యులు లి అభివృద్ధి ప్రదాత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సార్ గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండాలి అని ప్రతి గ్రామానికీ పోయి ఇవ్వడం జరుగుతుంది సార్ సహకారంతో మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులు వైద్య ఖర్చులు నిమిత్తం బోయపల్లి సైదమ్మ 22000/- బోయపల్లి రూప 42000/- చెక్కులను అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నడింపల్లి యాదగిరి, మాజీ ఎంపీపీ మేడి నాగలక్ష్మి యాదగిరి,మాజీ సర్పంచ్ నిమ్మల స్వామి, మాదగోని రుషి గౌడ్,.ఉపసర్పంచ్ యర్రమాద వెంకన్న,బోయపల్లి శంకర్బో,యపల్లీ సత్తయ్య,దొడ్డి భద్రయ్య, జాల యాదయ్య,బొడ్డుపల్లి లావణ్య, చందపాక యాదయ్య. నాయకులు పాల్గొనడం జరిగింది...

## నారాయణపురం గ్రామ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ్మా



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్ 30,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణపురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ్మా,గ్రామ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.అసమానతల చీకట్లను పారదోలి తోటి వారి జీవితాల్లో వెలుగులు పంచేలా దివ్వెల పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఒక దీపం మరో దీపాన్ని వెలిగించినట్టుగానే ఒకరికొకరు చేయుతగా నిలిచి ప్రజా ప్రభుత్వ లక్ష్యమైన సకల జనుల సంక్షేమానికి ప్రగతికి పాటు పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీలు పెంచాలని విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలను తిరస్కరించిన ప్రజా ప్రభుత్వం



-ప్రజలపై భారం పడకుండా ప్రజా ప్రభుత్వం నిర్ణయం అభినందనీయం పోత్నక్ ప్రమోద్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 30(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ స్థానిక రహదారి బంగ్లాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలపై భారం పడకుండా విద్యుత్ చార్జీలు పెంచాలని విద్యుత్ పంపిణీ సంస్థలు ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలను తిరస్కరించిన తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అభినందనలు తెలుపుతూ సమావేశం నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి హర్షించారు ఈ సందర్భంగా గత ప్రభుత్వం 20 వేల కోట్ల కరెంటు చార్జీలను పెంచాలని తెలిపారు గతంలో డిస్కం 2014 -2016 -2017 గృహ వినియోగదారుల నుండి ఫిక్స్ చార్జీలు పెంచారని తెలిపారు కరోనా సమయంలో కూడా పేద మధ్యతరగతి ప్రజల ఇబ్బందులు కూడా అర్థం చేసుకోకుండా ఇష్టం వచ్చినట్టు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలను తీవ్రమైన ఇబ్బందులు గురి చేయడం జరిగింది, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు గడిచినడుస్తున్నప్పటి గత10 సంవత్సరాలగా టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కెసిఆర్ కుటుంబం రాష్ట్రంపై పడి దోచుకున్న ఏడు లక్షల కోట్ల రూపాయలకు ప్రతినెల మిత్తి చెల్లించుకుంటూ వాళ్లు చేసిన అప్పులు తీర్చుకుంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం ప్రజాపాలను కొనసాగుతుందని తెలిపారు, .ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్ ఈరపాక నరసింహ, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి పిట్టల బాలరాజ్, పట్టణ సేవాదళ్ అధ్యక్షులు డాకూరి ప్రకాష్, రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం 10వేల రూపాయాలు ఆర్థిక సాయం



మోటకొండూరు: అక్టోబరు 30(నిజం చెపుతాం)

మోటకొండూరు మండల కేంద్రానికి అయ్యప్ప సేవా సమితి సభ్యులు సిరబోయిన వెంకట మల్లేష్ యాదవ్ గారి తండ్రి సిరబోయిన యాదయ్య ఇటీవల మృతి చెందారు. బుధవారం రోజు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి,అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యంతో పాటు పలువురు సేవా సమితి సభ్యుల సహకారంతో పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు భాస్కరుని రఘునాథరాజు,సేవా సమితి సభ్యులు బచ్చ శ్రీశైలం,ఎగ్గిడి కృష్ణ, దయ్యాల పాండు,రేగు చంద్రశేఖర్,మానేగల్ల విక్రమ్,వంగాల మల్లేష్, సురపంగ శ్రీనివాస్, కొప్పుల శ్రీనివాస్, వంగపల్లి మహేందర్, బుగ్గ పాండు,నర్సింగ్ యాదవ్,బుగ్గ శ్రీశైలం, సత్తయ్య,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర,ఆలేరు నియోజకవర్గ ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 30(నిజం చెపుతాం)

“చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే పండుగే ఈ దీపావళి పండుగ ”ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర,ఆలేరు నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో పదేండ్ల చీకటిని పారద్రోలి ప్రజలు వెలుగుల రేఖలను సృష్టించారని ఆయన గుర్తు చేశారు. ప్రజాపాలనపై విషం చిమ్ముతున్న అజ్ఞానులకు..జ్ఞానదీపం వెలగేలా లక్ష్మీదేవి ఆశీర్వదించాలని బీర్ల ఐలయ్య కోరుకున్నారు. ఈ దీపావళి పండగ ప్రజల జీవితాల్లో వెలుగురేఖలను ఇనుమడింపచేయాలని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామిని కోరుకున్నారు.చిన్నారులు టపాసులు కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకొని వెలుగుల పండగను సంతోషాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## లంచం ఇవ్వడం తీసుకోవడం నేరం



విజిలెన్స్ వారోత్సవాలలో భాగంగా ఎస్వీ డిగ్రీ కళాశాలలో మారథాన్

సూర్యాపేట్ ప్రతినిధి అక్టోబర్ 30 నిజం చెపుతాం న్యూస్

విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నవంబరు 3వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని విజిలెన్స్ సిఐ డి.లింగయ్య అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని ఎస్వీ కళాశాలలో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు విజిలెన్స్ అవగాహన వారోత్సవాల నిర్వహణలో భాగంగా మారథాన్ కార్యక్రమన్నీ నిర్వహించారు. సమగ్రత, అవినీతి నిర్మూలన, లంచం ఇవ్వచూపడం, తీసుకోవడం నేరం వంటి అంశాలపై నవంబరు 3వ తేదీ వరకు కల్చర్ ఆఫ్ ఇంటెగ్రిటీ ఫర్ నేషన్స్ ప్రాస్పర్టీ అనే థీమ్‌తో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పబ్లిక్‌లో అవినీతి నిర్మూలనపై వాక్‌థాన్‌లు, మారథాన్‌లు, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా సోషల్ మీడియా ద్వారా వీటి గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మహేందర్, దుర్గ ప్రసాద్, ఉపేందర్, మధు, విద్యుత్ ఎస్ ఈ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల సేవలు బేష్



సిపిఐ ధనుంజయ నాయుడు వ్యాఖ్య

సూర్యాపేట్ ప్రతినిధి అక్టోబర్ 30 నిజం చెపుతా%శీ% న్యూస్

రాష్ట్రంలో పోలీసుల సేవలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు. బుధవారం నాడు ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ లో పాత్రికేయులతో మాట్లాడుతూ... ఇటీవల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి బెటాలియన్ పోలీసులను సుమారు పదిమందికి పైగా డిస్మిస్ చేశారని 37 మంది పోలీసులు సస్పెండ్ చేశారని వారందరినీ తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆయన కోరారు. వారికి వారాంతపు సెలవు లేకపోవడం అలాగే వారితోచేయించరాని పనులు చేయించడంతో మనస్థానికి గురై వారి కుటుంబ సభ్యులు రోడ్డుఎక్కి ధర్నా చేస్తే వారిని సస్పెండ్ చేయటం వారిని శాశ్వతంగాఉద్యోగాల నుంచి తొలగించడం సరైన చర్య కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఆయన వెంట మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి సిపిఐ పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఉన్నారు

## అనాధ పిల్లలకు ఆర్థిక సాయం



హుజూర్ నగర్ అక్టోబర్ 30 నిజం చెపుతాం

హుజూర్ నగర్ శ్రీనగర్ కాలనీలో ఉన్న జిప్సీ అనాధ పిల్లల ఆశ్రమం నందు శ్రీమతి అనంతలక్ష్మి పి హెచ్ ఎన్ ఓ కీర్తిశేషులు తామర అనిల్ కుమార్ పెద్ద కూతురు పోలిశెట్టి అనూష పుట్టిన రోజును.పిల్లలతో జరుపుకున్నారు.ఈ సందర్భంగా అనంతలక్ష్మి పిల్లలకు 25 కిలోల బియ్యం కిరాణా సరుకులు.పట్టాసులు మరియు పిల్లలకి స్వీట్లు ఇవ్వడం జరిగినది. పిల్లలు మీకు మంచి భవిష్యత్తు ఉన్నవి మీరు చదివి పై స్థాయికి ఎదగాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిల్లల వసతి గృహం ఇన్చార్జ్. ధన్పాల్ మరియు చిన్ని,డి ఎస్ ఆరట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు, బద్రి పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ క్రిభ్ కో ప్రాంతీయ మహాజన సభ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన డేగ.బాబు కి సన్మానం



అనంతగిరి,అక్టోబర్ 30:

(నిజం చెపుతాం) అనంతగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ క్రిభ్ కో ప్రాంతీయ మహాజన సభ మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన డేగ.బాబు ను బుధవారం సంఘసభ్యులు అమీనాబాద్ మాజీ సర్పంచ్ బుధవారం అనంతగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఘనంగా సన్మానించారు.అనంతరం అనంతగిరి సొసైటీ చైర్మన్ క్రిబ్ కో మెంబర్ డేగ బాబు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నీటిపారుదల పోరా సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పి.వీరయ్య, సి హెచ్.విశ్వేశ్వరావు, బి.సత్యనారాయణ, కె.దాసు, కాశయ్య, అమీనా బాద్ మాజీ సర్పంచ్ ఎం.కోటేశ్వరరావు, సంఘ ఉద్యోగులు ఎన్.రామకృష్ణ మాజీ సీఈఓ ఎన్.సైదులు, వై. చిన్న కృష్ణ, బి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# హత్య ప్రయత్నం చేసిన నిందితులు పట్టుకోవడం జరిగింది



హుజూర్ నగర్ అక్టోబర్ 30 నిజం చెపుతాం

రెండు రోజుల క్రింద పాలకీడు మండలం జాన్ పాడు గ్రామంలో, వ్యక్తిగత విభేదాల కారణంగా, వెచ్చ సందీప్ అనే వ్యక్తి పై అతని వైరీవర్గం వారు అయినా ఫణీందర్, జహంగీర్ ఇరువురు దాడి చేసి, తీవ్రంగా గాయపరచడం జరిగింది. వారికి ఉబ్బెల్లి సందీప్, బాణవత్ సైదులు, సలాం, షేక్ సైదులు అను వ్యక్తులు సహకరించినట్లు తెలుస్తున్నది

ఇట్టి విషయమై పోలీసులు పాలకీడు పోలీస్ స్టేషన్లో వెంటనే హత్య ప్రయత్నం లాంటి కఠినమైన నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి, దర్యాప్తు చేపట్టి, నిందితులను కూడా వెంటనే పట్టుకోవడం జరిగింది. అదేవిధంగా టీఎస్ 29 ఆర్ 6111 ఎర్టిగా కారును మోటార్ సైకిల్ స్కూటీ కత్తిని సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది అదేవిధంగా వారిని న్యాయస్థానం ముందు హాజరు పరిచి జైలుకు పంపడం జరుగుతుంది. అయితే ఈ విషయాన్ని కొందరు వ్యక్తులు/సంస్థలు తమ స్వప్రయోజనాలను ఆశించి, ఉనికిని చాటుకునేందుకు, సమాజంలో వర్గాల మధ్యల చిచ్చుపెట్టే విధంగా రెచ్చగొట్టే విధంగా, అసలు విషయాన్ని తప్పుదారి పట్టిస్తూ, ఈ ఘటనను మతపరమైన ఘర్షణగా చిత్రీకరిస్తూ తప్పుడు వార్తలని, పోస్టులను సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేస్తూ, తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కావున దయచేసి ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి అటువంటి తప్పుడు వార్తలు, పుకార్లను నమ్మవద్దని ఈ ప్రకటన ద్వారా కోరుచున్నాము. అదేవిధంగా ఇటువంటి తప్పుడు సమాచారాన్ని పోస్ట్/షేర్ చేసే వారి మీద కూడా కేసులు నమోదు చేసిచట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది ఈ సంఘటన, కేవలం గ్రామంలో ఆధిపత్యం కొరకు వ్యక్తిగత విభేదాల నేపథ్యంలో మాత్రమే జరిగింది. అంతేకానీ, జరిగిన సంఘటనకు ఎటువంటి కుల, మత, వర్గ విభేదాలతో సంబంధం లేదు కాబట్టి ఈ సంఘటన గురించి వాట్సాప్, ఫేస్బుక్ లేదా ఇతర సోషల్ మీడియాలలో వస్తున్నటువంటి తప్పుడు కథనాలను/వార్తలను, పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. అటువంటి తప్పుడు కథనాలను ఖండిస్తూ ఒక బాధ్యతగల పౌరునిగా, మీరు కూడా, ప్రజలకు అదే సోషల్ మీడియా ద్వారా పైన చెప్పిన విధంగా అసలు విషయాన్ని చేసి, తద్వారా ప్రజా శాంతి కి భంగం కలుగకుండా మీ వంతు సహకారాన్ని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో

హుజూర్ నగర్ సిఐ చరమందరాజు జాన్ పాడ్ ఎస్సై హుజూర్ నగర్ఏఎస్ఐ బలరాం రెడ్డి పోలీసు లు పాల్గొన్నారు.

## హుజూర్నగర్ లో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో త్వరలో మినీ స్టేడియం లో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు



హుజూర్ నగర్ అక్టోబర్ 30నిజం చెపుతాం

నిర్వహించుకుందాం - మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి...లి

హుజూర్నగర్ ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్లో ఈరోజు జిల్లాస్థాయి 14,17 సంవత్సరాలలోపు స్కూల్ స్థాయి కబడ్డీ పోటీలనుసీనియర్ నాయకులు గెల్లి రవి,వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూర్నగర్ లో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సౌజన్యంతో ఐదు కోట్ల రూపాయల మినీ స్టేడియం ఏర్పాటుకు త్వరలో నిధులు విడుదల కానున్నాయని, మినీ స్టేడియం ఏర్పాటుకు స్థలము పరిశీలనలో ఉన్నామని, అది తక్కువ సమయంలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను మినీ స్టేడియంలో మనం ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన ఆశభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలోఎండి అజాం బాబా,సూర్యాపేట దేవిశెట్టి రవి, సునీల్ ,హుజుర్నగర్ పిడిలు మైసయ్య జనార్దన్ రెడ్డి,ఉస్మాన్,నరేష్,రవీందర్ రెడ్డి,వెంకటేశ్వర రావు పీడీనాయకులు సులువ.చంద్రశేఖర్,వేముల నాగరాజు, వెల్దండ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పోలీసు అధికారుల నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్



జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు.

సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పీ సూర్యాపేట జిల్లా.

సూర్యాపేట్ ప్రతినిధి అక్టోబర్ 30 నిజం చెపుతాం న్యూస్

జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా పోలీసు అధికారులతో నెలవారి సమీక్షా సమావేశం నిర్వహించి అధికారులు విధులు నిర్వహణలో వత్తిడి లేకుండా అప్రమత్తంగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. వత్తిడి అధిగమించడానికి కొంత సమయం యోగా, మెడిటేషన్ చేయాలి అని సూచించారు. సిబ్బంది పని వత్తిడి నుండి ఉపశమనం పొందడం కోసం ఈ సమీక్షలో భాగంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ మెడిటేషన్ సంస్థకు చెందిన మెడిటేషన్ మాస్టర్ శ్రీనివాస రాజు చే సిబ్బంది వత్తిడినీ అధిగమించడం పై శిక్షణ నిర్వహించారు. విధులు నిర్వహణతో పాటుగా ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ కేసులు పెండింగ్ లేకుండా చూడాలి, నాణ్యమైన దర్యాప్తు చేయాలి, పిర్యాదులపై త్వరగా స్పందించాలి అన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. నేరాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా కార్డన్ అండ్ సెర్చ్ లు, పటిష్టమైన పెట్రోలింగ్, పోలీస్ బీట్స్ నిర్వహించాలని సిబ్బందికి తెలిపినారు, క్షేత్రస్థాయి పోలీసు విధులపై ఇన్స్పెక్టర్స్, డీస్పీ లు పర్యవేక్ష్యన చేయాలని అన్నారు. సైబర్ మోసాల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి వ్యక్తిగత వివరాలు అపరిచితులకు తెలపవద్దు. సైబర్ నేరాలపై అవగాహన్ కల్పించాలి. సైబర్ నేరాలపై ప్రణాళికతో పని చేయాలి.

ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పి

జిల్లా పోలీస్ శాఖ తరపున ప్రజలందరికీ ఎస్పి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపినారు. అందరూ కలిసిమెలిసి ఉత్సవాలని సంతోషంగా జరుపుకోవాలని. టపాసులు పెల్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి, పిల్లలను గమనించాలి అన్నారు. ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని. దీపావళి క్రాకర్స్ అమ్మే దుకాణదారుడు ముందస్తుగా అధికారుల అనుమతి ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పీలు నాగేశ్వరరావు, జనార్ధన్ రెడ్డి, డీస్పీ శ్రీధర్ రెడ్డి, డీసీర్బ్ డీస్పీ మట్టయ్య, సైబర్ సెక్యూరిటీ డీస్పీ శ్రీనివాస రావు, ఆర్ డీస్పీ నరసింహ చారి, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సై లు ఉన్నారు.

## సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు



మాజీ మంత్రి సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి

సూర్యాపేట్ ప్రతినిధి అక్టోబర్ 30 నిజం చెపుతాం న్యూస్

వెలుగుల పండుగ దీపావళి తెలుగువారి జీవితాల్లో వేల కాంతులు నింపాలని మాజీ మంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. చీకటి మీద వెలుగు, చెడు మీద మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తి సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు.దీపావళి సందర్భంగా ప్రజలందరికీ సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని, ప్రజలందరి జీవితాలు శోభాయమానంగా వెలుగొందాలని, ప్రతి ఇంటా ఆనంద కాంతులు విరాజిల్లాలని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆకాంక్షించారు.

## యాదవ సదర్ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ



హుజూర్ నగర్ అక్టోబర్ 30 నిజం చెపుతాం

3 న జరిగే యాదవ సదర్ సమ్మేళనం విజయవంతం చేయాలి

మేళ్లచెరువు గంగమ్మ గుడిలో సదర్ సమ్మేళన కమిటీ సభ్యులు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో సదర్ సమ్మేళనం కమిటీ చైర్మన్ ఎన్ఎం శ్రీకాంత్ యాదవ్, కమిటీ అధ్యక్షులు బొల్లం సిద్దు యాదవ్ , కమిటీ ఇన్చార్జ్ మర్ల వీరబాబు యాదవ్ లు మాట్లాడుతూ మన ప్రాంత అస్తిత్వానికి మన జాతి గుర్తింపునకు మన సంస్కృతి సంప్రదాయాలు పునాదులని అలాంటి సంప్రదాయమైన సదర్ సమ్మేళనం నవంబర్ 3 ఆదివారం రోజున సాయంత్రం 5 గంటలకు బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్ కోదాడలో ఏర్పాటు చేయడం జరిగింది. కోఆర్డినేటర్ బత్తుల కిట్టు యాదవ్, కన్వీనర్ వీరబోయిన లింగయ్య యాదవ్ , వైస్ ప్రెసిడెంట్ బొమ్మ సాయి కృష్ణ యాదవ్ ,కౌన్సిలర్ జక్కుల వీరయ్య యాదవ్ హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు జక్కుల నరేందర్ యాదవ్, కోశాధికారి కోడి ఉపేందర్ యాదవ్ ప్రధాన కార్యదర్శి జడ అంజి యాదవ్, హుజూర్నగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ మరియు గరిడేపల్లి మండల ఇంచార్జ్ గడ్డం అనిల్ కుమార్ యాదవ్ , మేళ్లచెరువు యాదవ పెద్దలు పాల్గొన్నారు

## చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి మాజీమంత్రి జగదీష్ రెడ్డి



పెన్ పహాడ్ అక్టోబర్ 30 నిజం చెబుతాం:

దీపాల కాంతులవలె ప్రతి ఇంటా వెలుగులు నిండాలి..

ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి..

పెన్ పహాడ్ మండలం తో పాటు సూర్యాపేట నియోజకవర్గంలోని వివిధ గ్రామాల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీకటిని పారద్రోలే వెలుగుల పండుగ దీపావళి అని.. దీపాల కాంతులవలె తెలంగాణలోని ప్రతి ఇంటా వెలుగులతో నిండాలిని ఆకాంక్షిస్తూ దీపావళి పండుగ సందర్భంగా ప్రజలందరికీ మాజీమంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామన్నారు. చీకటిని పారద్రోలే వెలుగుల పండుగన్న ఆయన.. నరకాసుర వదతో దీపావళి పండుగ జరిగినట్లు.. మన తెలంగాణ లోనూ చీకట్లు తొలగి మళ్లీ అభివృద్ధితో వెల్లివిరియాలన్నారు. అగ్ని కొలువైన దీపాల వెలుగులు మనలో అజ్ఞానాంధకారాన్ని తొలగించి, చైతన్యాన్ని రగిలించి బంగారు తెలంగాణ

## సేవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలి



మున్సిపాలిటీలో ఉద్యోగ వీరమణ పొందిన వర్క్ ఇన్స్పెక్టర్ వీరారెడ్డికి ఘనంగా సన్మానం.

నేరేడుచర్ల అక్టోబర్ 30 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందినవర్క్ఇన్స్పెక్టర్ వీరారెడ్డిని సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు ప్రకాశ్, సరితలు నేరేడుచర్ల :ఉద్యోగ వీరమణ అనంతరం ప్రతి ఒక్కరు సమాజ సేవలో భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, వైస్ చైర్మన్ ఆలక సరిత అన్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వర్క్ ఇన్స్పెక్టర్గా పని చేస్తూ ఉద్యోగ వీరమణ పొందిన వీరారెడ్డికి నిర్వహించిన విడ్కోలు సమావేశంలో పాల్గొని మాట్లాడారు.అనంతరం వీరారెడ్డిని పలువురు, సిబ్బంది, ఉద్యోగులు కాలువలతో సత్కరించారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## సులభతరమైన పౌర సేవలకు సహకారం అందించండి :నారా లోకేష్



నిజం న్యూస్ బ్యూరో(అమరావతి)అక్టోబర్ 30: ఆంధ్రప్రదేశ్ లో అమెజాన్ డాటా సెంటర్ ఏర్పాటు చేయండి. సులభతరమైన పౌరసేవలకు సహకారం అందించండి అని అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఎండి రేచల్ స్కాఫ్ తో జరిగిన భేటీలో మంత్రి లోకేష్ తెలిపారు. అమెరికాలో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పెట్టుబడుల జైత్రయాత్ర కొనసాగుతోంది. లాస్ వెగాస్ లో ఐటి సర్వ్ సినర్జీ సదస్సుకు హాజరైన మంత్రి లోకేష్ అక్కడి ప్రాంగణంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యూఎస్) మేనేజింగ్ డైరక్టర్ రేచల్ స్కాఫ్ ను కలిసి ఏపిలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలించాల్సిందిగా విజ్ఞప్తిచేశారు.

## ఆంధ్రప్రదేశ్ లో టెక్ స్టార్టప్ లలో నవీన ఆవిష్కరణలు:ఐటీ మంత్రి లోకేష్

నిజం న్యూస్ బ్యూరో (అమరావతి) అక్టోబర్ 30: ఆంధ్రప్రదేశ్ లో టెక్ స్టార్టప్ లకు ఎఐ టూల్స్, మెంటార్ షిప్ అందించండి. ఎఐ ఆధారిత పరిశ్రమల కోసం యువతకు స్కిల్ శిక్షణ ఇవ్వండి అంటూ సేల్స్ ఫోర్స్ సిఈఓ క్లారా షిహ్ ను మంత్రి నారా లోకేష్ భేటీలో కోరారు. సేల్స్ ఫోర్స్ ఎఐ సిఈఓ క్లారా షిహ్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ లాస్ వెగాస్ లోని సినర్జీ సమ్మిట్ ప్రాంగణంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... "స్మార్ట్ గవర్నెన్స్, ఎఐ డ్రివెన్ ఎకానమీపై మేం దృష్టిసారించాం..ఆంధ్రప్రదేశ్‌లో ఎఐ స్కిల్లింగ్ కార్యక్రమాలను ప్రారంభించేందుకు సహకారం అందించండి. మా రాష్ట్రంలో ఎఐ ఆధారిత పరిశ్రమల కోసం యువతకు స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ ఇచ్చి శ్రామిక శక్తిని సిద్ధం చేయండి. సేల్స్‌ఫోర్స్ %ూ×% సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు, ప్రయోగాత్మక శిక్షణను అందించడానికి విద్యా సంస్థలతో భాగస్వాములు కండి. ఆంధ్రప్రదేశ్ టెక్ స్టార్టప్ ఎకోసిస్టమ్ అభివృద్ధి చేసేందుకు స్థానిక స్టార్టప్‌లకు %ూ×% టూల్స్, మెంటార్‌షిప్‌ను అందించండి. టెక్ స్టార్టప్‌లలో నవీన ఆవిష్కరణల కోసం మీ వ్యవస్థాపక స్ఫూర్తి ఆంధ్రప్రదేశ్ ఆశయాలకు అనుగుణంగా ఉంది అని సేల్స్ ఫోర్స్ సిఈఓ క్లారా సిహ్ కు వివరించారు.

## ఉమ్మడి కూటమి నామినేటెడ్ పదవుల జాబితా నేడు విడుదలయ్యేనా.....!?



నిజం న్యూస్ బ్యూరో (అమరావతి) అక్టోబర్ 30: దీపావళి దీపాలు వెలగబోతున్నాయి. పరదాలు తొలగ బోతున్నాయి.. నామినేటెడ్ పదవులు, టీడీపీ నాయుకులను పలకరించేనా.. ఆ అవకాశాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ఇవ్వబోతున్నారా..! కొంతమందికి దీపావళి రోజు పండుగ కళ రాబోతుందా..?అంతా ఆంధ్రప్రదేశ్ సియం చంద్రబాబు నాయుడు అభిష్టం.. అసలు విషయాని కొస్తే, నాయుకులకు దీపావళి పండుగ లోపే మరో నామినేటెడ్ పదవుల జాభితాను విడుదుల చేస్తామన్నారు సీఎం చంద్రబాబు నాయుడు. నేడు దీపావళి పండుగ. ఈ రోజు అయినా నామినేటెడ్ పదవుల జాభితా విడుదల చేస్తారా...??. విద్య, ఐటీ, ఎలక్ట్రికల్స్ మంత్రి నారా లోకేష్ విదేష పర్యటనలో వున్న నేపథ్యంలో, ఆయన ఇక్కడ లేకుండా, నామినేటెడ్ పదవుల జాబితాను, సీఎం చంద్రబాబు విడుదల చేయగలరా...? నామినేటెడ్ పదవుల పండుగ వాతావరణం కన్పించడం లేదని, అన్నమాట చంద్రబాబు నిలబెట్టుకోలేరని, గత అనుభవాలున్నాయని, టీడీపీ నాయకులు గుసగుసలు ఆడుకొంటున్నారు.. ఇంతక ముందు చెప్పిన మాట నిలబెట్టుకునే అలవాటు లేని సీఎం చంద్రబాబు నాయుడు, ఈ సారైనా మాట నిలబెట్టుకుంటారా..!! వేచి చూడాల్సిందే అంటు టీడీపీ నాయుకులు తమలో తాము చర్చించు కొంటున్నారు.

## ఏపీ లో కరువు మండలాల జాబితా ప్రకటించిన సర్కార్

నిజం న్యూస్ బ్యూరో(అమరావతి)అక్టోబర్ 30: ఏపీలో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కరవు మండలాల జాబితాను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా ఐదు జిల్లాల్లోని 54 మండలాలను కరవు ప్రభావితమండలాలుగా పేర్కొంటూ రెవెన్యూ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కర్నూలు, చిత్తూరు అనంతపురం, సత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లోని 54 మండలాలు కరవు బారిన పడినట్టు వెల్లడించింది.

## పల్నాడు జిల్లాలో... చాపకింద నీరులా వ్యాప్తి చెందుతున్న డయేరియా



నిజం న్యూస్ బ్యూరో(పల్నాడు జిల్లా)అక్టోబర్ 30: ఆంధ్రప్రదేశ్ లో డయేరియా వైరస్ చాపకింద నీరులా వ్యాపిస్తోంది. మొన్న విజయనగరం జిల్లాను వణికించిన డయేరియా..ఇప్పుడు తాజాగా పల్నాడు జిల్లాలో డయేరియా కేసుల విజృంభణ ఆందోళన రేకెత్తిస్తోంది. పల్నాడు జిల్లా, దాచేపల్లి లో డయేరియా సమస్యను పరిష్కరించేలా ప్రభుత్వ యంత్రాంగం వేగంగా స్పందించింది. అధికారులను అలర్ట్ చేసింది. అటు సీఎం, మంత్రుల ఆదేశాలతో ప్రభుత్వం యంత్రాంగం మొత్తం కదిలింది. అక్కడి పరిస్థితి ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు డయెరియా బాధిత కుటుంబాలను పరామర్శించి, బాధిత కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందిస్తున్నారు. శానిటేషన్ కార్యక్రమం చేపట్టారు. డయేరియా వ్యాప్తి చెందకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. డయేరియా భారిన పడకుండా ఉండేలా పలు సూచనలు చేస్తున్నారు. దాచేపల్లిలో ప్రస్తుత బోర్ నీటిని ఆపేసి..అధికారులు ట్యాంకర్లలతో నీటిని సరఫరా చేస్తున్నారు. దాచేపల్లి వాసులు వాడుతున్న నీటిని టెస్టుల కోసం ల్యాబ్ కు పంపించారు. రిపోర్టు రాగానే చర్యలు చేపట్టనున్నారు.

## తిరుపతిలో ఎక్స్ పైర్ డేట్ దాటిన మద్యం అమ్మకాలు..!



నిజం న్యూస్ బ్యూరో(తిరుపతి జిల్లా)అక్టోబర్ 30: తిరుపతిలో దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. తిరుపతిలో ఎక్స్ పైర్ డేట్ దాటిన మద్యం అమ్మకాలు .. జోరుగా కొనసాగుతున్నాయి. తిరుపతిలోని శిల్పారామం ఆవరణంలోని ఓ మద్యం షాపులో కాలం చెల్లిన మద్యం విక్రయాలు జరుగడం తాజాగా వెలుగు లోకి వచ్చింది. ప్రశ్నించిన కస్టమర్లపై నిర్వాహకులు దురుసు ప్రవర్తన తో రెచ్చిపోయారు. అనంతరం ఎక్సైజ్ సిబ్బందికి వినియోగదారులు..ఫిర్యాదు చేశారు. దింతో మద్యం దుకాణంలో ఎక్సైజ్ శాఖ తనిఖీలు నిర్వహించింది. మద్యం సిండికేట్ లో కీలక సభ్యుడిగా లిక్కర్ షాపు నిర్వాహకుడు ఉన్నాడు. గతంలో ఓ మాజీ మంత్రి పేరుతో ఈయన దందాలు చేసాడని సమాచారం.

## డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయనున్న ఏపి ప్రభుత్వం

నిజం న్యూస్ బ్యూరో (అమరావతి)అక్టోబర్ 30 : రాష్ట్రంలో 16,347 పోస్టులతో నవంబర్ 6న మెగా డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 3-4 నెలల్లో నియామక ప్రక్రియ పూర్తిచేసి, వచ్చే విద్యా సంవత్సరానికి పోస్టింగులు ఇచ్చేలా ప్రణాళిక సిద్ధం చేసింది. ఇప్పటికే జిల్లాల వారీగా ఖాళీలు, రోస్టర్ పాయింట్లు, సమాంతర రిజర్వేషన్ల వివరాలను డిఈఓ ల నుంచి సేకరించింది. మరోవైపు టెట్ తుది కీ విడుదల కాగా, 2న ఫలితాలు వెల్లడికానున్నాయి.

## రిలయన్స్, ఎయిర్‌టెల్‌కు బీఎస్ఎన్ఎల్ మాస్టర్ స్ట్రోక్.. ఇక సిమ్ లేకుండానే కాల్స్!




నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా)అక్టోబర్ 30: 'డైరెక్ట్ టు డివైజ్' సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చిన బీఎస్ఎన్ఎల్ గ్లోబల్ శాటిలైట్ కమ్యూనికేషన్ సంస్థ, వియాసత్‌తో కలిసి సరికొత్త సేవలు అందుబాటులోకి తీసుకురానుంది. మొబైల్ టవర్లతో పనిలేకుండానే ఫోన్ కాల్స్ ఇక అంతరాయం లేని సేవలు స్మార్ట్‌ఫోన్లు స్మార్ట్‌వాచ్‌లు, ఇతర స్మార్ట్ డివైజ్‌లు కూడా శాటిలైట్ కమ్యూనికేషన్ విజయవంతంగా ట్రయల్స్ నిర్వహించింది. రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్‌కు ప్రభుత్వరంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ మరోమారు మాస్టర్ స్ట్రోక్ ఇచ్చింది. గ్లోబల్ శాటిలైట్ కమ్యూనికేషన్ సంస్థ 'వియాసత్'తో కలిసి 'డైరెక్ట్ టు డివైజ్ (డీటుడీ) సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు ట్రయల్స్ కూడా పూర్తిచేసుకుంది. ఆండ్రాయిడ్, ఐవోఎస్ యూజర్లు ఇద్దరికీ ఇది అందుబాటులోకి రానుంది.స్మార్ట్‌ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, ఇతర స్మార్ట్ డివైజ్‌లను నేరుగా ఈ టెక్నాలజీ సాయంతో అంతరాయం లేని కాల్స్ మాట్లాడుకోవచ్చు. ట్రయల్స్‌లో భాగంగా 36 వేల కిలోమీటర్ల దూరంలోని ఉపగ్రహాన్ని ఉపయోగించి దిగ్విజయంగా ఫోన్ కాల్ చేయడం జరిగింది.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన మోడరన్ హైస్కూల్ విద్యార్థి.



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)అక్టోబర్ 30..నిజం చెపుతాం న్యూస్..మలికిపురంలో మంగళవారం జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ లెవెల్ పోటీలలో మోడరన్ హైస్కూల్ లో 10 వ తరగతి చదువుతున్న బోను అభిషేక్ స్కూల్ గేమ్స్ లెవెల్ లో బ్యాడ్మింటన్ టీమ్ విన్నర్ గాను, అలాగే వ్యక్తిగత విభాగంలో స్టేట్ లెవెల్ లో రన్నర్ గా నిలిచి సత్తా చాటినట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ డాక్టర్ జి. వి. రావు తెలిపారు. ఈ సందర్భంగా రావు మాట్లాడుతూ... అభిషేక్ నవంబర్ 17నుండి మధ్యప్రదేశ్ రాష్ట్రములో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటాడని తెలిపారు. జాతీయ స్థాయి పోటిల్లో కూడా అభిషేక్ మెరుగ్గా రాణించాలని రావు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అభిషేక్ ను అధినేత జి. వి. రావు, అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి, హెడ్ మాస్టర్ ఎం. చిట్టిబాబు, మోడరన్ స్టాఫ్ అభినందించారు.

## ఈఏపీ సెట్ 4వ విడత కౌన్సెలింగ్‌పై నిర్ణయం తీసుకోండి..

\- - -



అధికారులకు హైకోర్టు ఆదేశం...

నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా) అక్టోబర్ 30: ఆంధ్రప్రదేశ్ లో ఇటీవల కురుసిన వర్షాలకు కొన్ని ప్రాంతాల్లో వరదలు సంభవించడం వల్ల.. ఆయా ప్రాంతాలకు చెందిన పలువురు విద్యార్థులు ఏపి ఈఏపి సెట్ 2024 కౌన్సెలింగ్ లకు హాజరుకాలేక పోయారు. దీంతో నష్టపోయిన వారందరి కోసం మిగిలిపోయిన సీట్ల భర్తీకి మరోమారు కౌన్సెలింగ్ జరపాలని ఓ విద్యార్థి తల్లి హైకోర్టులో వేసిన పిటిషన్ ను కోర్టు విచారించింది. హైకోర్టు ఈ వినతిపై పది రోజుల్లో తగిన నిర్ణయం తీసుకోవాలని ఏపీ ఈఏపీ సెట్-2024 కన్వీనర్‌తో పాటు ఇతర అధికారులను ఆదేశించింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి రాజశేఖరరావు ఉత్తర్వులిచ్చారు. దీనిపై తదుపరి విచారణను 2 వారాలకు వాయిదా వేశారు. అక్టోబర్ 30న సీఏ ఫౌండేషన్, ఇంటర్ 2024 పరీక్షల ఫలితాలు.. ఐసీఏఐ ప్రకటన

ఐసీఏఐ సీఏ ఫౌండేషన్, ఇంటర్మీడియట్ పరీక్ష 2024 ఫలితాలు అక్టోబర్ 30న విడుదల చేయనున్నట్లు ఐసీఏఐ అధికారిక ప్రకటన వెలువరించింది. ఫలితాలు విడుదలైన తర్వాత అభ్యర్థులు ఐసీఏఐ అధికారిక వెబ్‌సైట్‌లో రోల్ నంబర్, రిజిస్ట్రేషన్ నంబర్ వివరాలు నమోదు చేసి ఫలితాలు సరి చూసుకోవచ్చని తెలిపారు.

ఈ పరీక్షల ఫలితాల కోసం అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు.

## జిల్లాలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు - కలెక్టర్ ప్రశాంతి



తూర్పుగోదావరి జిల్లా (రాజమండ్రి)అక్టోబర్ 30..నిజం చెపుతాం న్యూస్..

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీని ప్రక్కదారి పట్టించే విధంగా ఐడి లిక్కర్, సారా బట్టీలు, గంజాయి ఇతర మత్తు పానీయాలు, బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇటువంటి వారిపై ఇప్పటికే కేసులు నమోదు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఐడి లిక్కర్ కు సంబంధించి 25 చోట్ల దాడులను నిర్వహించి 24 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి 21 మందిని అరెస్టు చేయడం జరిగిందని పేర్కొన్నారు.బెల్లం ఊటకు సంబంధించి 5300 లీటర్లు, 6500 కిలోల బెల్లాన్ని రెండు వాహనాల ద్వారా అక్రమంగా తరలించడాన్ని గుర్తించి సదరు బెల్లం ఊటను ధ్వంసం చేసి రెండు వాహనాలను సీజ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. డిపియల్ కు సంబంధించి బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న 23 మందిని గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఘటనలో 43.39 లీటర్లను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.నల్లజర్ల, గోపాలపురం, దేవరపల్లి, కొవ్వూరు తో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో బెల్ట్ షాపులు నిర్వహణ చేస్తున్నట్లు అధికారుల దృష్టికి రావడం జరిగిందన్నారు. ఆ మేరకు అటువంటి వారి విషయంలో కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. లాటరీ పద్ధతి లో షాపులు పొందినవారు , వాటికి అనుసంధానంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తే వాటి లైసెన్స్ రద్దు చేస్తామని, ఈ మేరకు , రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించడం జరిగిందన్నారు. నాటుసారా విక్రయాలు ఎక్కడ జరిగిన తయారీ మరియు రవాణా చేసినా, కల్తీ కల్లు, గంజాయి అమ్మకం, రవాణా, అక్రమ నిల్వలు, ఇతర మత్తు పదార్దాల అమ్మకాలు, వినియోగము, నిల్వలు కలిగి ఉన్నా వారి పైన కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఆఫీసు టోల్ ఫ్రీ నెంబర్ కు 7093273981 ఫిర్యాదు చేయవచ్చునని, సమాచారము తెలిపిన వారి వివరాలు గోప్యత పాటిస్తారని తెలిపారు.

## ఇళ్ళ ముందు మురుగుతో ఇక్కట్లు



ఏలూరు అక్టోబర్ 30 ( నిజం పత్రిక ప్రతినిధి): దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం పాత ముప్పర్రు పంచాయతీ పరిధిలో జిల్లా పరిషత్ హై స్కూల్ కి వెళ్లే రహదారి పైన, హై స్కూల్ వెనుక వీధిలోను, మురుగు కాలువలలో మురుగు కదలక మురుగు రోడ్లపైనే ప్రవహిస్తోంది. మురుగు, వర్షపు నీరు డ్రైనేజీల్లోకి వెళ్లి పాడకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని, స్థానికులు తెలిపారు. రోజుల తరబడి ముజుకో కాలువలు శుభ్రం చేయకపోవడం డ్రైనేజీల్లో మురుగునీరు, వర్షపు నీరు రోడ్లపైకి చేరుతోందని స్థానికులు చెబుతున్నారు. మండల స్థాయి అధికారుల గ్రామంలో పారిశుధ్యం మరింత దిగజారిందని గ్రామస్తులు చెబుతున్నారు. జిల్లాస్థాయి అధికారులు స్పందించి మురుగు నీటి కాలువలు శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలుకోరుతున్నారు.

## ఈవీఎం వివి ప్యాడ్స్ లకు ప్రతిష్ట భద్రత ఏర్పాటు



కాకినాడ, అక్టోబర్ 30(నిజం ప్రతినిధి): ఈవీఎం, వీవీప్యాట్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల) లకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా..రెవెన్యూ, ఎన్నికలు, అగ్నిమాపక శాఖల అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో కాకినాడ డివిజన్ రెవెన్యూ అధికారి ఎస్.మల్లిబాబు, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురాన్ని కరువు జిల్లాగా ప్రకటించాలి : రాంభూపాల్



నిజం చెపుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర అక్టోబర్ 30 :

అనంతపురం జిల్లాలో ఖరీఫ్ లో అతివృష్టి, అనావృష్టితో సాగుచేసిన పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయని, అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ తెలిపారు. జిల్లాలో ఏడు మండలాలు మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడంపై జిల్లా ప్రజా ప్రతినిధులు స్పందించాలన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని కోరారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి : సిఐటియు



నిజం చొప్పుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర అక్టోబర్ 30 :

అనంతపురం మున్సిపల్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని బుధవారం మున్సిపల్ ఉద్యోగ కార్మిక సంఘం సిఐటియు నాయకులు అదనపు కమిషనర్ రామలింగేశ్వర్ తో వాగ్వాదం చేశారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కే.నాగభూషణం,తదితరులు మాట్లాడుతూ.. 26 మంది పారిశుద్ధ కార్మికులకు నాలుగేళ్ల గడుస్తున్న ఇప్పటికీ వారి బ్యాంకు ఖాతాలోకి వారి వేతనం జమ కాలేదన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## చాటపర్రులో పొలంబడి కార్యక్రమం



ఏలూరు అక్టోబర్ 30( నిజం పత్రిక ప్రతినిధి): రైతులను శాస్త్రీయంగా తీర్చిదిద్ది, ఆధునిక సాంకేతిక పద్ధతులు అనుసరించి తక్కువ పెట్టుబడి తో, ఎక్కువ దిగుబడులు సాధించాలని లక్ష్యంగా పొలంబడి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సెరికల్చర్ డిప్యూటీ డైరెక్టర్, వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త ఫణి కుమార్ అన్నారు. మంగళవారం ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. రైతులకు వ్యవసాయ యాజమాన్య పద్ధతులకు సంబంధించి సలహాలు, సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జాలిపూడి వెటర్నరీ సర్జన్ లక్ష్మీ రెడ్డి, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలి -చినబాబులు



బిక్కవోలు మండలం మెళ్ళూరు గ్రామానికి చెందిన ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఓటును అర్హత గల ప్రతీ ఒక్కరూ నమోదు చేయించుకోవాలని టీడీపీ గ్రామ అధ్యక్షుడు చవ్వాకుల చిన అచ్యుతరామయ్య (చినబాబులు) పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2021 ముందు గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ప్రతీ ఒక్కరూ నవంబర్ 6తేది లోపు నమోదు చేయించుకోవాలని కోరారు. సర్పంచ్ పెద్దిరెడ్డి సత్య సాయిరాం, సెక్రటరీ సీతాపతి , విఆర్ఓ వెంకటేష్,కూటమి నాయకులు గంగుమళ్ళ శ్రీనివాస్,పెద్దిరెడ్డి పి.శ్రీనివాసరావు .వీరబాబు పాల్గొన్నారు.

## వైసిపి పార్టీ వీడి టిడిపి లో చేరిన కౌన్సిలర్లు



పార్వతీపురం అక్టోబరు 30(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రం పార్వతీపురం పురపాలక సంఘానికి చెందిన ఐదుగురు వైకాపా కౌన్సిలర్లు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు .ఎమ్మెల్యే విజయ్ చంద్ర సమక్షంలో వారు పార్టీ కండువాలు వేసుకున్నారు కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలతో పాటు పార్టీ విధానాలనుంచి స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీలో చేరడం సంతోషమని ఎమ్మెల్యే అన్నారు. వైకాపాపార్టీ పరిస్థితి ఏమిటోఅందరికీ అర్థమైందని తల్లికి ,చెల్లికి న్యాయం చేయలేదు జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి ఏమి న్యాయం చేస్తారని అంతా తెలుసుకున్నారని ఎమ్మెల్యే అన్నారు. తల్లి, చెల్లి రాజశేఖర్ రెడ్డి ఉన్న సమయంలో చెప్పిన మాటలు వాళ్లు బయట పెడుతున్న డాక్యుమెంట్లు జగన్మోహన్ రెడ్డి ఎటువంటి ఆలోచనతో ఉన్నారో అర్థమవుతుందన్నారు. సొంత చెల్లికి ,తల్లికి న్యాయం చేయలేనా ఆయన రాష్ట్రంలోని ఆడపడుచులకు ఏం న్యాయం చేస్తారని ఎమ్మెల్యే అన్నారు. ఎటువంటి షరతులు లేకుండా పార్టీ విధానాలు నచ్చి తెలుగుదేశం పార్టీలోకి వచ్చిన కౌన్సిలర్లకు స్వాగతం పలుకుతున్నామని ఆయన అన్నారు. కౌన్సిలర్లుగా గెలిచిన వీళ్లంతా తమ వార్డుల అభివృద్ధికి ఎటువంటి పనులు చేయలేకపోయారని జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో కూడా ఎటువంటి నిధులు ఇవ్వక అభివృద్ధి కుంటుపడిందని ఆవేదనతో ప్రతి కౌన్సిలర్ ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు.

## పాఠ్యాంశాలపై సంపూర్ణ విజ్ఞానం కలిగి ఉండాలి



విద్యార్థులకు సూచించిన జిల్లా కలెక్టర్

పార్వతీపురం, అక్టోబరు 30(నిజం చెపుతాం ప్రతినిధి) : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు పాఠ్యాంశాలపై సంపూర్ణ విజ్ఞానం కలిగి ఉండాలని జిల్లా కలెక్టరు ఎ.శ్యామ్ ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. ఆ దిశగా విద్యార్థులను తీర్చి దిద్దడమే మై స్కూల్ -మై ప్రైడ్ ఉద్దేశ్యమనిపేర్కొన్నారు. మై స్కూల్ - మై ప్రైడ్ కార్యక్రమం లో భాగంగా బుధవారం ఉదయం స్థానిక డివిఎం పురపాలకోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి చదివే విద్యార్థుల ఉత్తీర్ణతా శాతం పెంచడం కోసం ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని అన్నారు.10వ తరగతికే పరిమితం కాకుండా మై స్కూలు%-%మై ప్రైడ్ ప్లస్ గా రూపొందించి అన్ని తరగతుల విద్యార్థులకు పాఠ్యాంశాలలో సంపూర్ణ విజ్ఞానం కలిగేలా తీర్చిదిద్దడం,ఆటలు,వ్యాస రచనలు,చర్చలు, సైన్స్ ఫేర్లలో విద్యార్థులు పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో మండల విద్యాశాఖాధికారి,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఏపీ భవన్ నిర్మాణానికి టెండర్లు




నిజం న్యూస్ బ్యూరో (అమరావతి) అక్టోబర్ 30: ఢిల్లీలో నూతన ఏపీ భవన్ ను నిర్మించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. రీ డెవలప్మెంట్ ఆఫ్ ఏపీ భవన్ పేరుతో డిజైన్లకు టెండర్లను పిలిచింది. 11.53 ఎకరాల్లో ఏపీ భవన్ నిర్మాణం చేపట్టనుంది. ప్రస్తుతం ఉన్న భవనాలను రెండు తెలుగు రాష్ట్రాలు కలిపి వినియోగించు కుంటున్నాయి. అయితే ఎన్నికలకు ముందు ఇరు రాష్ట్రాల అధికారులు భవన్ విభజనను ఖరారు చేసుకుని ప్రతిపాదనలు పంపగా కేంద్ర హోంశాఖ ఆమోదం తెలిపింది.

## ఉరి వేసుకున్న తల్లి కుమార్తెలు మృతి



కాకినాడ, అక్టోబర్ 30 (నిజం ప్రతినిధి): ఉరి వేసుకుని తల్లి కూతుర్ల మృతి చెందిన విషాద ఘటన మంగళవారం కాకినాడలో చోటుచేసుకుంది. అమ్మను బాగా చూసుకోవాలని ఆ యువతి వివాహం కూడా చేసుకోలేదు టైలరింగ్ చేస్తూ ఆ సంపాదనతోనే పోషించుకునేది, తనకు అత్యంత ఇష్టమైన తల్లి అనారోగ్యంతో పాటు మానసిక సమస్యలతో బాధపడుతుండటంతో తల్లడిల్లిన ఆమె తీవ్ర నిర్ణయం తీసుకున్నారు. ముందుగా తల్లికి ఉరేసి, ఆ తరువాత తాను అదే పనిచేసి మృతి చెందినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఘటన జరిగిన మూడు రోజుల తర్వాత ఇది వెలుగు చూసింది. కాకినాడ ఒకటో పట్టణ సిఐ నాగ దుర్గారావు తెలిపిన వివరాల ప్రకారం.. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం మండలం వై.కొత్తపల్లికి చెందిన ఆకాశం సరస్వతి (60). ఆమె కుమార్తె స్వాతి (28) 12 ఏళ్లుగా కాకినాడ పెంకె వారి వీధిలోని ఓ భవనం మొదటి అంతస్తులో అద్దెకు ఉంటున్నారు. సరస్వతి భర్త నరసింహారావు 16 ఏళ్ల క్రితం అనారోగ్యంతో చనిపోయారు. పెద్ద కుమార్తె బుజ్జికి వివాహం కాదా విశాఖలో ఉన్నారు. చిన్న కుమార్తె ఇంట్లోనే టైలరింగ్ చేస్తుండేవారు. సరస్వతి కొన్నాళ్లుగా అనారోగ్యం, మానసిక సమస్యలతో బాధపడుతున్నారు. దాంతో స్వాతి ఆందోళనలకు గురయ్యారు. ఈ క్రమంలోనే ఇంట్లోనే ఫ్యాన్ హుక్ కు చీరతో తల్లికి ఉరేసి ఆమె చనిపోయాక మంచంపై మృతదేహాన్ని ఉంచి. తాను ఉరేసుకున్నట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. మూడు రోజులుగా పాలు పోసే వ్యక్తి చేశాను గుమ్మం వద్ద ఉంచుతున్న.. తీసుకోకపోవడంతో ఇంటి యజమాని గుర్రాల శ్రీనివాస్ కు విషయం చెప్పాడు. తలుపులు తీయకపోవడం, ఇంట్లోంచి దుర్వాసన వస్తుండడంతో ఫిర్యాదు చెయ్యగా పోలీసులు వచ్చి చూశారు. మృతదేహాలు పాడైపోయి ఉన్నాయి. బుధవారం కాకినాడ జిజిహెచ్ కు రెండు మృతదేహాలను మార్చురీకి తరలించి వైద్య అధికారులు పోస్టుమార్టం నిర్వహించి. రెండు మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఒకటవ పట్టణ సిఐ నాగ దుర్గారావు, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా సరస్వతి కుటుంబం కొన్నాళ్లు కర్ణాటకలో ఉండి వచ్చింది. భర్తచనిపోయిన తరువాత సరస్వతిపిల్లలనుతీసుకునికాకులనువచ్చేసినట్లు తెలుస్తోంది.

## ఎమ్మెల్యే నల్లమిల్లి సమక్షంలో బీజేపీలోకి చేరికలు



తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి )అక్టోబర్ 30..నిజం చెపుతాం న్యూస్..

అనపర్తి మండలం పొలమూరులో వైసిపి నాయకులు సత్తి వెంకటరెడ్డి(మీసాల శ్రీను), నల్లమిల్లి చంద్రశేఖర్ రెడ్డి,తాడి అర్జున్ రెడ్డి, సత్తి భాస్కరరెడ్డి తదితర25 మంది వైసిపి నాయకులు అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. ఎమ్మెల్యే వారికి బిజెపి కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి కన్వీనర్ ములగపాటి శివరామకృష్ణంరాజు బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన .... ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్



ప్రజలందరూ సరైన జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సహాలతో పండుగ జరుపుకోవాలి.

పార్వతీపురం, అక్టోబరు 30(నిజం చెపుతాం ప్రతినిధి) : సరైన జాగ్రత్తలు పాటిస్తూ ఆనందోత్సహాలతో దీపావళి పండుగ జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ ప్రజలకు సూచించారు. ప్రజలకు, పోలీసు సిబ్బందికి, మీడియా మిత్రులకు ఎస్పీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం, దుష్ట శక్తులపై దైవ శక్తి సాధించిన విజయాలకు ప్రతీకగా జరుపుకునే దీపావళిని పండుగను జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆనందంగా జరుపుకోవాలని, చీకట్లను చెరిపేసే దీపావళి అందరి జీవితాల్లో నూతన కాంతులు నింపాలని, ప్రజలందరికి సకల శుభాలు, సంపదలు, సౌభాగ్యాలు, విజయాలు కలగాలని జిల్లా ఎస్పీ ఆకాక్షించారు. ప్రమాదాలకు దూరంగా ఉండి దీపావళి పండుగను ప్రజలు జరుపుకోవాలని, తల్లిదండ్రుల సమక్షంలో మాత్రమే పిల్లలు జాగ్రత్తగా టపాసులు కాల్చాలని విజ్ఞప్తి చేశారు.

## నేషనల్ హైవే కన్సల్టింగ్ సభ్యునిగా ఎంపీ పిల్లి బోసు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(రామచంద్రపురం)అక్టోబర్ 30..,నిజం చెపుతాం న్యూస్...

నేషనల్ హైవే కన్సల్టింగ్ కమిటీ సభ్యులు గా రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ నియమితులయ్యారు. ఈమేరకు నేషనల్ హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా ఉత్తర్వులు జారీచేసినట్లు వైసీపీ శ్రేణులు తెలిపాయి.

లోక్ సభ నుంచి వైఎస్ అవినాష్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు నుంచి బోస్ కి కమిటీ లో స్థానం దక్కినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ బోస్ కి పలువురు అభినందనలు తెలిపారు.

## ఆత్మహత్యాయత్నానికి యత్నించిన యువతిని రక్షించిన బొమ్మూరు పోలీసులు..



తూర్పుగోదావరి జిల్లా (రాజమహేంద్రవరం)అక్టోబర్ 30..నిజం చెపుతాం న్యూస్..

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం నామవరం సి బ్లాక్ రింగ్ రోడ్డు సెంటర్ చెందిన కర్రీ నాగ బసవ రెడ్డి భార్య నీలాపు శిరీష అతని డైరీలో చనిపోవటానికి వెళ్లిపోయినట్లుగా రాయడంతో ఆమె తల్లిదండ్రులు బొమ్మూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించిన బొమ్మూరు పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కాశీ విశ్వనాథ్, క్రైమ్ ఏ ఎస్ ఐ ఏ.కే సత్యనారాయణ ఆధ్వర్యంలో వారి సిబ్బంది ఫోన్ ద్వారా ఆ యువతి ఆచూకీ ఒక గంటలో కనిపెట్టడం జరిగింది. ధవలేశ్వరం బ్యారేజ్ పై ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న విషయాన్ని గమనించి,ఆమెని రక్షించి బొమ్మూరు పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చి కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగినది. ఈ సందర్భంగా అర్బన్ ఎస్పి, ఇతర ఉన్నత అధికారులు బొమ్మూరు పోలీసులను అభినందించడం జరిగినది.

## పర్యాటక ప్రాంతాలలో ప్లాస్టిక్ వినియోగం నిషేధం



పర్యావరణానికి హాని జరిగితే చర్యలు

క్యాంప్ ఫైర్ కు అనుమతులు తప్పని సరి జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్

నిజం చెపుతాం న్యూస్ గూడెం కొత్త వీధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు అక్టోబరు 30 పర్యాటక ప్రాంతాలలో ప్లాస్టిక్ వినియోగం నిషేదించామని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. పర్యావరణానికి, అడవులకు హాని కలిగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పర్యాటక ప్రాంతాలలో రహదారులు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో పంచాయతీ రాజ్, రహదారులు భవనాలు, వైద్య ఆరోగ్య శాఖ, టూరిజం, రవాణా, అటవీ శాఖ, ఎక్సైజ్, ఇంజనీరింగ్ అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. పర్యాటక సీజన్ ప్రారంభమైందని, పెద్ద ఎత్తున పర్యాటకులు సందర్శిస్తారని చెప్పారు. ఏజెన్సీ ముఖ ద్వారాల వద్ద పర్యాటకుల వాహనాలను, పర్యాటకులను నమోదు చేయాలని సూచించారు. పర్యాటకులు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని చెప్పారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ (వర్చువల్ ) జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, పాడేరు డి. ఎఫ్. ఓ, పి.వి. సందీప్ రెడ్డి, డి.ఆర్. ఓ, బి. పద్మావతి, జిల్లా పర్యాటక అధికారి జి.దాసు, జిల్లా పంచాయతీ అధికారి బి. లవరాజు, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్. కుమార్, రహదారులు భవనాల శాఖ ఇ ఇ బాల సుందరబాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. జమాల్ బాషా, వివిద శాఖ అధికారులు, ఎంపిడి ఓలు తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ దుర్మరణం

నిజం న్యూస్ బ్యూరో(తిరుపతి జిల్లా) అక్టోబర్ 30: తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజకవర్గం, చంద్రగిరి హైవేలో చెర్లోపల్లి క్రాస్ రోడ్ వద్ద ఈచర్ వాహనం రాంగ్ రూట్ లో వచ్చి స్కూటర్ మీద వస్తున్న హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణను ఢీ కొట్టడంతో అక్కడిక్కడే మరణించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ సొంతూరు పనభాకం,ఆరిగలవారి పల్లికి చెందినవాడు. ప్రస్తుతం యల్.యస్ నగర్ లో నివాసం ఉంటూ రేణిగుంట పోలీస్ స్టేషన్ లో విదులు నిర్వహిస్తున్నాడు.

## మంచి లక్ష్యంతో ఎదగండి- సమాజానికి ఉపయోగపడండి

౼జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

నిజం చెపుదాం గూడెం కొత్త వీధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, అక్టోబర్ 30: విద్యార్థులందరూ మంచి లక్ష్యంతో ఉన్నత స్థితికి ఎదగాలని, సమాజానికి ఉపయోగపడాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ విద్యార్థులకు హితబోధ చేసారు. బుధవారం స్థానిక పరభుత్వ జూనియర్ కళాశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కిశోరి వికాస్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు మనసులో చెడు ఆలోచనలు లేకుండా మంచి ఆలోచనలు పెంచుకోవాలన్నారు. జీవితంలో భవిష్యత్తు కోసం మంచి లక్ష్యాన్ని నిర్దేసించుకొని ఉన్నత స్థానాలకు ఎదగడానికి ప్రణాలికాయుతంగా సిద్ధం కావాలని సూచించారు. అదేవిధంగా మంచి ఆరోగ్యం కోసం పౌష్టికాహారం తీసుకోవాలని, చెడు సావాసాల జోలికి వెళ్ళకుండా తగు జాగ్రత్తలు వహించాలని కోరారు. ఆడ పిల్లలు గుడ్ టచ్, బేడ్ టచ్ గూర్చి అవగాహన పొందాలని, టీనేజ్ అంటే తెలిసీ తెలియని వయసని, ఈ వయసులో అనాలోచిత చర్యలకు పాల్పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని సూచించారు. అదేవిధంగా ఆడ పిల్లలు 18సంవత్సాలలోపు వివాహం చేసుకోవద్దని తద్వారా దుష్పరిణామాలు కొని తెచ్చుకోవద్దని హితవు పలికారు. జిల్లాలో పేదరికం వల్లనే బాల్య వివాహాలు జరుగుతున్నాయని, వాటినుండి బయటపడాలంటే అందరూ బాగా చదువుకొని ఉపాధి అవకాశాలు మెరుగు పర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. సూర్యలక్ష్మి, డిఎంహెచ్ఓ డా. జమాల్ భాష, డిఆర్డిఎ పిడి వి.మురళి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. దీనబంధు, డిసిపిఓ టి. సద్దు, డిపిఆర్ఓ పి. గోవింద రాజులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజల జీవితాలు వెలుగుల మాయం కావాలి

జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

నిజం చెపుదాం గూడెం కొత్త వీధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, అక్టోబర్ 30: జిల్లా ప్రజల జీవితాలు వెలుగుల మాయం కావాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆకాంక్షించారు. గురువారం దీపావళి పండగ పురష్కరించుకొని జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా దీపావళి పండుగ జరుపుకుంటామని, ప్రజలందరూ చెడును వీడి మంచి వైపు పయనించి వారి జీవితాలు వెలుగులమయం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఐటిడి ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ పాడేరు ఐటిడిఐ ఫరిదిలోని ప్రజలందరూ దీపావళి వేడుకలు మంచిగా జరుపుకోవాలని, భారీ శబ్దాలు వచ్చే బాంబులు, ప్రమాదకర మందుగుండు సామాను వినియోగించకుండా పర్యావరణ హితంగా దీపావళి జరుపుకోవాలని సూచిస్తూ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# గిరిజన సంక్షేమ శాఖ వసతి గృహాలలో డిప్యూటేషన్లను రద్దు చేయాలి

**- కమిషన్ల కోసం కక్కృతి పడుతున్న వార్డెన్లు**
**- దళారీ వార్డెన్ ల వ్యవస్థను సహకరిస్తున్న డిడి**
**- మౌలిక సదుపాయాలు లేక విలవిల లాడుతున్న విద్యార్థులు**
**- వసతి గృహాలలో విద్యార్థులకు రక్షణ కరువు**



మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 30 (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లోకల్ బాడీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ను కలిసి వినతి పత్రం అందించిన తరువాత ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు నాయక్ మరియు జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ వారు మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో ఉన్నటువంటి వసతి గృహాలలో పనిచేస్తున్న వార్డెన్లు అవినీతి అక్రమాలకు పాల్పడి డైట్ బిల్లుల సమయంలో కమిషన్లకు కక్కృతి పడి లక్షల రూపాయలు సంపాదిస్తున్నారు పిల్లలకు రక్షణ కల్పించకుండా సరైన మౌలిక సదుపాయాలు అందించకుండా పిల్లల కడుపు కొట్టి డబ్బు సంపాదనే ధ్యేయంగా పెట్టుకుని అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు ఈ దళారీ వ్యవస్థను జిల్లా అధికారి ప్రోత్సహిస్తూ సహకరిస్తున్నారు కనుక జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి వార్డెన్ ల ఇన్చార్జి వ్యవస్థను రద్దుచేసి ఒక్కొక్క వసతి గృహానికి ఒక వార్డెన్ మాత్రమే కేటాయించాలని లంబాడి హక్కుల పోరాట సమితి తరపున డిమాండ్ చేస్తున్నాం

## వచ్చిన రోజే సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ...

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం గౌడ్.**



కురవి,నిజంచెపుతాం,అక్టోబర్,30:సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వచ్చిన వెంటనే అదే రోజు లబ్దిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందని,కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.మాజీ జడ్పీటిసి అంబటి వీరభద్రం గౌడ్ అన్నారు.మంగళవారం సీరోలు మండలం ఉప్పరగూడెం.కొత్తూరు(సి) గ్రామాలకు చెందిన పలువురు లబ్దిదారులకు నల్లెల్ల గ్రామం లో అయన నివాసంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ...డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ సహకారంతో మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వచ్చిన రోజే లబ్దిదారులకు ఇవ్వడం జరుగుతుందని.,లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా అవసరమైతే వారి ఇంటి వద్దనే కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు,డోర్నకల్ నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు ఇస్లావత్ సుధాకర్ నాయక్.తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర చెక్ పోస్ట్ తనిఖీ.. ములుగు జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి



వాజేడు మండల ప్రతినిధి అక్టోబర్ 30 నిజం చెపుతాం వాజేడు మండలం జాతీయ రహదారి 163 పై చెరుకూరు గ్రామం వద్ద ఏర్పడు చేసిన చెక్ పోస్ట్ ను బుధవారం ములుగు జిల్లా పౌర సరఫరా లా శాఖ అధికారి తనిఖీలు నిర్వహించారు. సరిహద్దులోని చత్తీస్గడ్ రాష్ట్రంల నుండి కానీ ఇతర రాష్ట్రాల నుండి ఎలాంటి అనుమతి లేకుండా ధాన్యం ఇతర పంటల అక్రమ రవాణా జరగకుండా చెక్ పోస్ట్ వద్ద ఆయా సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఆదేశించారు ఈ సందర్భంగా. మాట్లాడుతూ రోజు వారి రికార్డు లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు సలహా లతో ఆదేశాలు జారీ చేసినట్లు. వాజేడు మండల రెవెన్యూ అధికారి డివిబి ప్రసాద్ పత్రిక ప్రకటన చేశారు ఈ కార్యక్రమానికి చెక్ పోస్ట్ సిబ్బంది పాల్గొనడం జరిగింది

## బీసీ సంఘం నర్సంపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి గా కోడి అశోక్ కుమార్ యాదవ్



నర్సంపేట టౌన్ రిపోర్టర్ అక్టోబర్ 30(నిజం చెపుతాం న్యూస్ ) నియామక పత్రాన్ని అందజేస్తున్న డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన కోడి అశోక్ కుమార్ యాదవ్ ను బీసీ సంక్షేమ సంఘం నర్సంపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి గా నియమిస్తున్నట్లు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కోడి అశోక్ కుమార్ కు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా కోడి అశోక్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో కుల వృత్తులుగా వేరైనా బీసీ లుగా మనమంతా ఒక్కటేనని నినాదంతో ఐక్యంగా ఒక్కటి కావడం కోసం నా వంతు కృషి చేస్తానని అన్నారు. అదే విధంగా నాపై నమ్మకంతో నియోజకవర్గ అధికార ప్రతినిధి గా నియమించిన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ తో పాటు నాకు సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి నందగిరి రజనీకాంత్, ఖానాపూర్ మండల అధ్యక్షుడు గంద్రాతి శ్రీనివాస్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్ లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కాల్ నాయక్ తండ లో పిడుగుపాటుకు యువకుడు బలి



చెన్నారావు పేట్ అక్టోబర్ 30(నిజం చెపుతాము ) చెన్నారావుపేట మండలం కేంద్రం లోని కోనాపురం కాల్ నాయక్ తండ గ్రామానికి చెందిన కొర్ర నాగరాజు40సంవత్సరాల వయసు గల యువకుడు పిడుగు పడి అక్కడికక్కడే మృతి, తండా వాసులు శోకమయం చెందినారు మృతి నికి భార్య కుమారుడు వున్నారు

## భూపాలపల్లి జిల్లా లో మావోయిస్టుల లేఖ కలకలం

**-బీఆర్ఎస్ నాయకులకు హెచ్చరిక**
**-వాస్తవమా? కల్పితమా?**

మహాదేవపూర్(భూపాలపల్లి)అక్టోబర్ 30 (నిజం చెపుతాం)జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో మావోయిస్టుల పేరిట చెక్కర్లు కొడుతున్న కరపత్రం. మహాదేవపూర్, మహాముత్తారం, పలిమెల, కాటారం. మల్హర్ రావు మండలాలలోని బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులను హెచ్చరిస్తూ మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరిట లేఖ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. బీఆర్ఎస్ నాయకులు దళిత బంధు పథకం ఇప్పిస్తామని, ప్రజల వద్ద మొదటి విడత, రెండో విడత అని చెప్పి లక్షల్లో డబ్బులు వసూలు చేశారని లేఖలో పేర్కొన్నారు.ఇప్పటికైనా ఆ డబ్బులు ప్రజలకు ఇవ్వాలని లేకుంటే తీవ్ర పరిమాణాలు ఉంటాయని లేఖ ద్వారా హెచ్చరించిన మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్.మావోయిస్టులే లేఖను విడుదల చేశారా..? లేక ఎవరైనా ఆకతాయిలు లేకను విడుదల చేశారా....? అనే కోణంలో విచారణ చేస్తున్నట్టు తెలుస్తోంది.

## గంధంపల్లి లో సొసైటీ ఎరువుల విక్రయ కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



బయ్యారం: అక్టోబర్.30. (నిజం చెపుతాం)బయ్యారం సొసైటీ పరిధిలో గల గంధంపల్లి పంచాయతీలో సొసైటీ ఎరువుల విక్రయ కేంద్రం సబ్ సెంటర్ ను ఎమ్మెల్యే కోరం కనకయ్య తో కలిసి మూల మధుకర్ రెడ్డి ప్రారంభించారు.అనంతరం గందంపల్లి, కొత్తపేట గ్రామానికి చెందిన రఘుపతి అనారోగ్య కారణంగా చనిపోగా వారి కుటుంబ సభ్యలను పరామర్శచిన ఎమ్మెల్యే కోరం కనకయ్య ,సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్ వారి కుటుంబానికి ప్రభుత్వ పరంగా మీ అండగా ఉంటామని ధైర్యం చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కారుబోతుల రామ్మూర్తి, ఐఎన్టిసి మండల అధ్యక్షుడు బొమ్మ కంటీ రాంబాబు, మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్, పుల్లూరి బాలరాజు, పెనుగొండ పుల్లయ్య, ఉల్లోజు సైదులు,దారం రఘుపతి, వడ్డే ఉదయ్,బుర్ర దుర్గారావు,గుర్రం అన్నపూర్ణ,భూక్య శ్రీను,కొండ సంతు,బోడ సాయి,తిప్పారపు మదన్,రాజు,గణేషు, తదితరులు పాల్గొన్నారు.

## ఛాంబర్ అభివృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తాం

**-నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి భరోసా**
**-అధ్యక్షులుగా ఎన్నికైన సురేష్ కు సత్కారం**



తొర్రూరు అక్టోబర్ 30(నిజం చెప్పుతాం)చాంబర్ ఆఫ్ కామర్స్ తో పాటు వ్యాపారుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి లు భరోసా ఇచ్చారు.ఛాంబర్ ఆఫ్ కామర్స్ తొర్రూరుకు మూడు రోజుల క్రితం నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షునిగా మచ్చ సురేష్, ప్రధాన కార్యదర్శి తల్లాడి హీరాదర్, కోశాధికారి చిదురాల శ్రీనివాస్ ఘన విజయం సాధించగా వారిని అభినందించారు. మచ్చ సురేష్ తో పాటు కార్యవర్గ ప్రతినిధులు బుధవారం మర్యాదపూర్వకంగా హైదరాబాదులో ఎమ్మెల్యేతో పాటు ఝాన్సీ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మచ్చ సురేష్ ను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఛాంబర్ ను మరింత అభివృద్ధి చేసేందుకు ఎల్లవేళలా అండదండలు అందిస్తామని తొర్రూరులో వ్యాపార రంగం ఇంకా అభివృద్ధి చెందాల్సిన ఆవశ్యకత ఉందని చెప్పారు. వ్యాపారుల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ని కలిసిన వారిలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మచ్చ లక్ష్మయ్య, తోట శ్రీనివాస్, రేవూరి శ్రీనివాస్, వనమాల ప్రకాష్, మినకంటి శ్రీనివాస్, మద్ది భాస్కర్ తదితరులు ఉన్నారు.

## డఫోడిల్స్ పాఠశాలలో కాలుష్య రహిత దీపావళి పై అవగాహనా సదస్సు




**- వెలుగుల పండగ దీపావళిని ప్రకృతిహితంగా జరుపుకుందాం!**
**- డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాల అధినేత చింతల నరేందర్**
**- పర్యావరణహిత బాణసంచాలే మేలు**

నర్సంపేట టౌన్ రిపోర్టర్ అక్టోబర్ 30(నిజం చెపుతాం న్యూస్ )వెలుగుల పండగ దీపావళిని ప్రకృతిహితంగా జరుపుకుందాం అని డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాల అధినేత చింతల నరేందర్ అన్నారు. బుధువారం నర్సంపేట పట్టణ కేంద్రంలోని డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాలోని అధినేత చింతల నరేందర్ ఆధ్వర్యంలో కాలుష్య రహిత దీపావళి అంటి క్రాకర్స్ పై అవగాహనా సదస్సు ఏర్పాటు చేసి పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి ప్రతి ఒకరికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల అధినేత చింతల నరేందర్ మాట్లాడుతూ..ప్రకృతి మనుషులను విడదీయరాని అనుబంధం మనం ఏం చేసినా పర్యావరణ హితంగా ఉండాలని కాలుష్యం మరింత పెంచేలా బాణసంచా కాలిస్తే మన మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదముంది. రణగొణ ధ్వనులతో కూడిన బాణాసంచా పేలుళ్లతో వృద్ధులు, దీర్ఘకాలిక రోగులకు తీవ్రఇబ్బందులుంటాయి. చిన్నారులు, గర్భిణుల కు భద్రత ఇవ్వాలన్నా పర్యావరణహిత బాణసంచాలే మేలు అని ప్రతి ఒక్కరు కాలుష్య రహిత దీపావళి జరుపుకోవాలని అవగాహన కల్పించారు.అనంతరం అధ్యాపక బృందానికి, విద్యార్థినీ, విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యాయులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా,హెచ్. ఆర్. డి విజయలక్ష్మి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఓ వరం

**-ఎమ్మెల్యే కోరం కనకయ్య.**



బయ్యారం: అక్టోబర్.30.(నిజం చెపుతాం )బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ బి. విజయ అధ్యక్షతన స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా 19 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణి చేసి అనంతరం మాట్లాడుతూ ఆడపిల్లల్నికన్నతల్లి దండ్రుల ఆర్థిక కష్టాలను తీర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కళ్యాణ లక్ష్మీ పథకాన్ని రాష్ట్రంలో గొప్పగా అమలు చేస్తున్నారని,పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలకు రూపకల్పన చేసి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అమలు చేస్తూ రేవంత్ రెడ్డీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ దైవదినం, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి,భూక్యా ప్రవీణ్ నాయక్,బీజ్జా వెంకటేశ్వర్లు,కంబాల ముసలయ్య,తమ్మిశెట్టి వెంకటపతి,వేల్పుల శ్రీను,నాయిని శ్రీనివాస్ రెడ్డి,చెరుకుపల్లి నర్సయ్య,పగడాల శ్రీనివాస్,బత్తిని రామ్మూర్తి,పోలేబోయిన వెంకటేశ్వర్లు,గుంజా వీరస్వామి.తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే శిక్షణ కార్యక్రమం



గోపాల్పేట్ మండల రిపోర్టర్ అక్టోబర్ 30 బుధవారం (నిజం చెబుతాం) గోపాల్పేట్ మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎన్యుమారెటర్స్ కు శిక్షణ ఇవ్వడం జరిగింది. కార్యక్రమం లో ఎంపీడీవో శంకర్ నాయక్ ఎమ్మార్వో తిలక్ రెడ్డి ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ జాకీర్ హుస్సేన్ వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం



కల్వకుర్తి ప్రతినిధి సిద్ధి అక్టోబర్ 30 ( నిజం చెపుతం ):- కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలానికి చెందిన అనిశెట్టి వెంకటయ్య సాగర్ ప్రమాదవశాత్తు మృతి చెందడం జరిగింది.ఈ విషయం దారమోని గణేష్ ద్వారా తెల్సుకుని మృతుడి కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.వెంకటయ్య కుటుంబానికి భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటామని ఉప్పల వెంకటేష్ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ సైన్యం, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, బిఆర్ఎస్వి నాయకులు అల్లుడు కృష్ణ, పెరుమాళ్ళ రమేష్, తల్లారి పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం నూతన మండల అధ్యక్షులు కార్యవర్గం నియామకం

కల్వకుర్తి తలకొండపల్లి ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 30 ( నిజం చెపుతాం ): కల్వకుర్తి నియోజకవర్గం లోని తలకొండపల్లి మండలంలోని ముదిరాజ్ కుల బంధువులకు నమస్కారం.కుల పెద్దల నిర్ణయం మెరకు 05/11/2024 రోజున ఉదయం 10:00 గంటలకు ముదిరాజ్ మండల కమిటీ నూతన కార్యవర్గని ఎన్నుకోవడం జరుగుతుంది.కావున తలకొండపల్లి మండల ముదిరాజ్ కుల బంధువులు అందరూ హాజరై కార్యక్రమన్ని విజయవంతం చేయగలరు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు బొల్లా యాదగిరి,మాజీ జడ్పీటీసీ పద్మ నర్సింహా, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్ట్, శానమోని పాండు ,ముదిరాజ్ సంఘం కల్వకుర్తి తాలూకా ప్రధాన కార్యదర్శి పద్మ అనిల్ ముదిరాజ్,మాజీ మండల అధ్యక్షులు రొయ్యల యాదయ్య, ముదిరాజ్ సంఘం మండల యువజన అధ్యక్షులు పుట్ట నాగరాజు,గ్రామ అధ్యక్షులు బొల్లా బాలయ్య,శానామోని పాండు,నూకం శేఖర్,భాషమోని శ్రీరాములు, నూకం శేఖర్,నూకం శ్రీరామ్,పద్మ విఠల్, ఉప్పనమోని యాదయ్య, నూకం కృష్ణ,ఉప్పనమోని గణేష్, బొల్లా శ్రీను, ఈసరి శ్రీకాంత్,కాటిక నరేష్, ఈసరి బాలకృష్ణ,పుట్ట శ్రీరామ్, భాషమోని కిషోర్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

## కుక్కల దాడిలో... బాలుడికి తీవ్ర గాయాలు



రామగుండం అక్టోబర్ 30 ( నిజం చెపుతా%శీ%) రామగుండం కార్పొరేషన్ పరిధిలో వీధి కుక్కల బెడద ం౦ జు ం౦ జు క ు . . పెరిగిపోతావున్నది. ఏ వీధిలో చూసిన రాత్రనకా, పగలనకా దారిన, పోయే వాళ్ళని కారుస్తూ.. బెదిరిస్తూ ఉన్నాయి. రామగుండం కార్పోరేషన్ పరిధి లో పదుల సంఖ్యలో కుక్కలు వీధుల వెంబడి తిరుగుతూ ఉన్నాయి. బుధవారం రోజున గోదావరిఖని మజీద్ కార్నర్ సమీపంలోని,తన ఇంటి ముందు బహిర్భూమికి వెళుతున్న.. సమయంలో సయ్యద్ హైమాన్,అనే మూడేళ్ల బాలుడిపై దాడి చేశాయి. తల కుడి వైపు నొసలు పై, మీద పడి చర్మం ఊడే విధంగా కొరికాయి. అది గమనించిన చుట్టుపక్కల వాళ్లు కేకలు వేయడంతో... కొరికిన ముక్కలను కూడా పట్టుకొని పారిపోయాయి. తీవ్ర గాయాల పాలైన బాలుడిని,గోదావరిఖని స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి వెంటనే తరలించారు. కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించాలని పలువురు డిమాండ్ చేశారు.

## మ్యూజికల్ బ్రాస్ బ్యాండ్ కార్యాలయ%శీ% ప్రారంభోత్సవం...



రామగుండం అక్టోబర్ 30 (నిజం చెపుతాం) రామగుండం పారిశ్రామిక కేంద్రంలో, స్థానిక 42వ డివిజన్ లో మ్యూజికాల్ బ్రాస్ బ్యాండ్ అసోసియేషన్ కార్యాలయాన్ని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన రామగుండము మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు బాలరాజ్ కుమార్,ముస్తఫ్ఫా,సీనియర్ నాయకులు గట్ల రమేష్,ధూళికట్ట సతీష్ ,ఆడెపు దశరథం,బ్యాండ్ అసోసియేషన్ నాయకులు సదానందం,అన్వార్ పాషా,సతీష్,లాల్ మొహమ్మద్,మోదీన్,రఫీ,గట్టయ్య,రాజ్మహమ్మద్,శంకర్,గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ ,ఔట్ సోర్సింగ్ కార్మికుల హక్కుల సాధన కోసమే ఐ ఎన్ టి యు సి యూనియన్ స్థాపన



రామగుండం అక్టోబర్ 30 (నిజం చెపుతా%శీ%) కాంట్రాక్ట్ %డ% ఔట్ సోర్సింగ్ కార్మికుల హక్కుల సాధన కోసమే సింగరేణి కాంట్రాక్ట్ %డ% ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్-ఐ ఎన్ టి యు సి, స్థాపన యూనియన్ లో పెద్ద సంఖ్యలో జాయిన్ అవ్వండి.తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ అన్నారు. తేదీ:30-10-2024, సెంటినరీ కాలనీ లోని శ్రీపాద భవన్ యందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో...ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ ...సింగరేణి లో ఉన్న కాంట్రాక్ట్ %డ% ఔట్ సోర్సింగ్ కార్మికుల హక్కుల సాధన కోసం ప్రత్యేకంగా సింగరేణి కాంట్రాక్ట్ %డ% ఔట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ - ఐ ఎన్ టి యు సి ను, ప్రారంభించామని.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,ఐటి,శాఖ మంత్రి వర్యులు,శ్రీధర్ బాబు,ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు డా జి సంజీవ రెడ్డి, నాయకత్వంలో కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల సాధన కోసం కృషి చేస్తున్నామని అన్నారు.అందులో భాగంగానే దేశంలోనే మొట్టమొదటి సారి ఎక్కడ లేని విధంగా లాభాల వాటా లో.. నుండి వారికి 5,000 రూ.ఇచ్చామని, అంతే కాకుండా రూపాయి కట్టకుండా 30 లక్షల ప్రమాద భీమా సౌకర్యం బ్యాంకర్ల తో మాట్లాడి, ఇపించామని దీనిని త్వరలో 40 లక్షలు,చేసేలా కృషి చేస్తామని అన్నారు. అంతే కాకుండా కాంట్రాక్ట్ కార్మికుల రిటైర్మెంట్ వయసు 60 నుండి 61 పెరిగేలా.. చూస్తామని,కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా ఏర్పడ యూనియన్ లో పెద్ద సంఖ్యలో నమోదు కావాలని కోరారు. అనంతరం దానికి సంబందించన లోగో ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహ రెడ్డి ,ధర్మపురి,వడేపల్లి దాస్,వికాస్ కుమార్ యాదవ్,కోట రవీందర్ రెడ్డి,ఉడుత శంకర్,కిరణ్ రెడ్డి, అరేపల్లి శ్రీనివాస్, విజయ్ మోహన్, రామారావ్,గడ్డం తిరుపతి,కిషన్ రావు, కొమురయ్య, పెద్ద సంఖ్యలో కాంట్రాక్ట్ %డ% ఔట్ సోర్సింగ్ కార్మికులు పాల్గొన్నారు.

## వాల్టా కేసు నమోదు

చెన్నారావు పేట్ రిపోర్టర్ అక్టోబర్ 30(నిజం చెపుతాము ) అమీనాబాద్ ఆదర్శ పాఠశాల చెట్లు నరికేసి నందు కు అటవీ శాఖ సెక్షన్ అధికారి సరిత వాల్టా కింద కేసు నమోదు చేశారు పాఠశాల లో చెట్లు నరికి వేసిన విషయం తెలుసు కున్న అటవీ అధికారులు ఎంపీడీఓ శ్రీ వాణి మంగళవారం పాఠశాల ను సందర్శించి సుమారు 65 చెట్లను నరికి నట్టు గుర్తించారు ఉపాధ్యాయు లతో మాట్లాడి వాల్టా కింద కేసు నమోదు చేశారు ఎంపీవో శ్రీదర్ రాజు ఎఫ్ బి వో యోగి కార్యదర్శి నిట్టు పాల్గొన్నారు

## దివ్యాంగులు ఫిజియోథెరపీ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలి




**- డా.నిషాంత్ వెల్లడి...**

కురవి,నిజంచెపుతాం,అక్టోబరు 30:కురవి మండల కేంద్రంలో ఎంఈఓ కార్యాలయంలో ఫిజియోథెరపీ క్యాంపు ను దివ్యాంగులు విద్యార్థి,విద్యార్థినీలు(0నుండి 18సం") వున్న పిల్లలు ఈ క్యాప్ సద్వినియోగం చేసుకోవాలి,ప్రతి బుధవారం క్యాంపునిర్వహించబడుతున్నది,పిల్లలు సద్వినియోగ పరుచుకోవాలని డా.నిషాంత్ తెలిపినారు,కాళ్ళు చేతులు వంకర గా ఉన్న పేషెంట్ల కు (ఆర్థోపెడిక్ ,సెరిబ్రెల్ పాల్సి), ఫిజియోథెరపీ చేయడం జరుగుతుంది అన్నారు.వారిపట్ల తగు జాగ్రత్తలు పాటించాలని పిల్లల తల్లిదండ్రులకు పలు సూచనలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ నిషాంత్ తో పాటు ఐఇఆర్ పి లు వీరేందర్,మంగీలాల్,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శేష జీవితాన్ని, కుటుంబ సభ్యులతో కలిసి జీవితం ఆనందంగా గడపాలి





రామగుండం అక్టోబర్ 30 (నిజం చెపుతాం) ఉద్యోగ విరమణ పొందిన అధికారులను సన్మానించి,జ్ఞాపకాలు అందజేసిన సిపి అధికారులకు, సిబ్బందికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం: పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్. పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు,విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన ఏఎస్ఐ మరియు ఎ ఆర్ఎస్ఐ లను బుధవారం రోజున,రామగుండం పోలీస్ కమీషనర్,కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో... రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్ (ఐజి),పాల్గొని పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు పోలీసు అధికారులను వారి కుటుంబ సభ్యుల తో కలిసి శాలువా,పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈరోజు పదవీ విరమణ పొందిన ఏ. పున్నం చాంద్ ఏ ఎస్ఐ,1989 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా ఎంపికై అంచలంచలుగా ఎదిగి,36 సంవత్సరముల,8 నెలల,15 రోజులు విధులను నిర్వర్తించడం జరిగింది.లిఎ ఆర్ ఎస్ఐ కె. సమ్మయ్య ,సి ఏ ఆర్, రామగుండం, 1985 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా వచ్చి, అంచలంచలుగా సర్వీసులోని 40 సంవత్సరముల విధులను నిర్వర్తించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు,సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.సుదీర్ఘ కాలం పాటు,పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే,విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు.ఉద్యోగ విరమణ పొందిన తర్వాత వచ్చే ప్రయోజనాలను త్వరగా అందించాలని సిబ్బందికి తెలియజేశారు. ఉద్యోగ విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు.తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు.ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు,సిసియస్ ఏసీపీ వెంకట స్వామి,ఎఆర్ ఎసిపి ప్రతాప్,సుందర్,రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్,వామన మూర్తి,సంపత్,శ్రీనివాస్, మల్లేశం,ఇన్స్పెక్టర్ కృష్ణ, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం,స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు

**- ఎండి.ఖలిద్ జివికె ఈఎమ్ఆర్ఐ అత్యవసర సేవల కార్యనిర్వహణాధికారి.**



ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్30 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: దీపావళి పండుగ రోజుల తీసుకోవాల్సిన ముఖ్య జాగ్రత్తలు.దీపావళి పండుగను దేశం మొత్తం కుటుంబ సభ్యులతో చాలా సంతోషంగా,ఆనందంగా జరుపుకోవాలని కోరుకుంటూ ఈ దీపావళి పండుగా దేశం మొత్తం ప్రకాశిస్తుంది కాబట్టి ఈ పండుగను కాంతి పండుగ అంటారు.ఈ కాంతి పండుగ కొన్ని సార్లు మనం చేసే నిర్లక్ష్యం, అజాగ్రత్త వలన చీకటిగా మారే అవకాశం ఉందివాహనాల ద్వారా మరియు ఇతర ప్రమాదాలు శ్వాశ సంబంధిత ప్రమాదాల వలన ఈ సారి 8 నుండి 15 శాతం పెరుగుతాయని అంచనా.వాహనాలు ద్వారా మరియు ఇతర ప్రమాదాలు ఇంకా శ్వాశకు సంబంధించిన అత్యవసర ప్రమాదాలు ఇంకా పెరిగే అవకాశం ఉంది.1.ప్రస్తుతం సగటు కంటే రోడ్డు ప్రమాదాలు రోజుకు 258 వరకు పెరిగే అవకాశం ఉంది.రోజుకి 300 కి పైగా ప్రమాదాలు కేవల మద్యం సేవించి వాహనాలు నడపడం వలనే జరుగుతున్నాయి.2.టపాసులు పేల్చడం వలన వచ్చే పొగ వలన శ్వాశ సంబంధిత సగటు కంటే అధికంగా ఈ పండుగకు 138 నుండి 150 అత్యవసర కేసులు నమోదు అయ్యే అవకాశం ఉంది.3.సాధారణ రోజుల్లో వాహన ప్రమాదాలు కాకుండా ఇతర ప్రమాదాలు,కాలిన గాయాలు పైన నుండి కింద పడడం,సుమారు రోజుకి 172 కేసులు వరకు ఉన్నాయి.ఈ సారి వాటి సంఖ్య 200 కు పెరిగే అవకాశం ఉంది.4.అదనంగా దీపావళి లేదా మరుసటి రోజున మనం తీసుకునే ఆహార విషయంలో జాగ్రత్తలు పాటించకపోతే తీవ్రమైన కడుపు నొప్పి తో ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉంది.గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ఈ సారి మరింత జాగ్రత్తలు పాటించి సుఖ సంతోషాల మధ్య పండుగను జరుపుకోవాలని కోరుతున్నాము.ఉబ్బసం వంటి శాస్వ సమస్యలు ఉన్నవాళ్లు,లేదా గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వృద్ధుల పట్ల వాళ్ళ పరిసరాల విషయంలో జాగ్రత్త వహించాలని కోరుతున్నాము.రాష్ట్రంలో అత్యవసర సేవల చికిత్స లో నైపుణ్యం కలిగిన సిబ్బందితో ప్రతి మండలంలో అంబులెన్స్24 గంటలు అందుబాటులో ఉంటారు.ఎక్కడైనా ప్రమాదాలు జరిగితే దయచేసి ముందుగా 108 కి సమాచారం ఇవ్వాలని కోరుతున్నాం. దీపావళి టపాసులు కాలుస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు 1.టపాసులు ఇంటి బయట దూరంగా పేల్చాలి.2.ధ్వని ఎక్కువగా వచ్చే టపాసులు కాల్చకపోవడం ఎంతో మేలు. 3.టపాసులు కాలుస్తున్నప్పుడు శరీరానికి వదులుగా ఉండే నూలు దుస్తులు ధరించాలి.4.చిన్న పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు పెద్దవాళ్ళు పక్కనే ఉండాలి.5.కళ్ళకు కచ్చితంగా చెప్పులు ధరించాలి.6.కంట అద్దాలుమరియు మాస్క్ ధరించాలి.7.చేతులతో టపాసులు పేల్చకూడదు. లిఏదైనా విందు ఏర్పాటు చేస్తుంటే.1.మద్యం తాగి వాహనాలు నడపకుండా చూసుకోవాలి.2.ఒకవేళ తాగి ఉంటే మీ దగ్గరే ఉండనివ్వండి.3.అతిధులు ఎక్కువ మద్యం సేవించారో గమనించి ఉంటే వారు ఇంటికెళ్లాడానికి ప్రయాణ సౌకర్యం కల్పించండి.4.ఉబర్ మరియు ఓల లాంటి ప్రయాణ సౌకర్యాలను ఉపయోగించుకోండి.లిమీరు ఏదైనా విందుకు వెళ్ళాలి అనుకున్నప్పుడుదయచేసి మద్యం సేవించి వాహనాలు నడపకూడదు.గత సంవత్సరం అలా చేసిన చాలా మంది మన మధ్యలో లేరు.మీరు మద్యపానం చెయ్యాల్సి ఉంటే విందు స్థలంలోనే బస చెయ్యడానికి ఏర్పాటు చేసుకోండి.లేదా ఇంటికి వెళ్లే ముందుగానే తగిన ప్రయాణాన్ని ఏర్పాటు చేసుకోండి. ప్రమాదం జరిగి కాలిన గాయాలు ఏర్పడినప్పుడు జాగ్రత్తలు.1.వెంటనే 108 సిబ్బందికి సమాచారం ఇవ్వండి.2.కాలిన గాయాల పైన చల్లగా ఉండే నీరు 10 నుండి 20 నిమిషాల వరకు పోయావలెను.3.శుభ్రమైన గుడ్డతో కాలిన గాయాన్ని కప్పి ఉంచవలెను.4.కొబ్బరి నూనె,సిరా లాంటిని గాయాల మీద పోయకూడదు 5.కాలిన గాయాలకు వైద్యుని సలహా ప్రకారం ఆయింట్మెంట్ పూయవలెను.

# మిస్సింగ్ మరియు అసహజ మరణాల కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి






రామగుండం అక్టోబర్ 30 (నిజం చెపుతా%శీ%) ఇన్వెస్టిగేషన్ పూర్తి ఆధారాలతో పారదర్శకతతో చేసి, నేరస్తులకు శిక్ష పడే విధంగా పనిచేయాలి.త్రీ లేయర్ పద్ధతి ద్వారా ఎన్ వి డబ్ల్యూ ఎస్ ఎగ్జిక్యూట్ చేయాలి: పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్,ఐపిఎస్.రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి , మంచిర్యాల జోన్ పరిధిలోని డిసిపి,ఎసిపి,సీఐ, పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ అధికారులతో ఆన్లైన్ జూమ్ మీటింగ్ ద్వారా యు ఐ కేసులు,గ్రేవ్ యు ఐ లాంగ్ పెండింగ్లో కేసుల పరిష్కారం,ఎస్సీ/ఎస్ టి, యు ఐ కేసులు, ఉమెన్ ఎగైనెస్ట్ కేసులు, పోక్సో,కేసుల పరిష్కారం, ఎన్ డి పి ఎస్,యాక్ట్ కేసుల, పెండింగ్ కేసులపై రామగుండము పోలీస్ కమీషనర్, ఎం.శ్రీనివాస్ ఐపిఎస్, (ఐజి) సమీక్షా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... అసహజ మరణాలు,మిస్సింగ్ కేసుల గురించి డి సి పి,ఎసిపి, సిఐ ల స్థాయిలో రివ్యూ చేసి,త్వరితగతిన పరిష్కరించాలని, ఎవరైనా తప్పి పోయినట్లు ఫిర్యాదు అందినచో ఆలస్యం చేయకుండా కేసు నమోదు చేసి తప్పి పోయిన వ్యక్తి యొక్క వివరాలతో కూడిన ఫోటో అన్ని పోలీస్ స్టేషన్ల కు పంపించి సంబంధిత వెబ్ సైట్ లో పొందు పరచాలని ఆదేశించారు.అదే విధంగా అసహజ మరణాలు దర్యాప్తు చేయునపుడు మృతుని మరణానికి గల కారణాలను లోతుగా పరిశోధించి, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి,తగు విధంగా పరిష్కరించాలని సూచించారు.అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజల్ చేయాలన్నారు.పోక్సో, ఎస్సీ,ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు.ప్రతి సిడి ఫైల్ ను, అందులో ఉన్న డాక్యుమెంట్స్ ను పరిశీలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని,పెండింగ్ ఉన్న సిసి నెంబర్లు తీసుకోవాలన్నారు.ప్రతి ఫైల్ లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం సిడి ఫైల్ పొందుపరచాలని తెలిపారు.నమోదైన కేసులకు సంబంధించినటువంటి పెండింగ్ లో ఉన్న ఆర్ ఎఫ్ ఎస్ ఎల్,ఎఫ్ ఎస్ ఎల్,పి ఎంఎ,డిఎన్ఏ,మెడికల్ సర్టిఫికెట్స్ ఎస్సీ ఎస్టీ కేసులలో క్యాస్ట్ సర్టిఫికెట్స్ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే వచ్చేలాగా చూడాలన్నారు.ప్రాపర్టీ కేసులలో ప్రివెంట్ యాక్షన్ తీసుకోవాలి.ప్రత్యేక టీం లను ఏర్పాటు చేసి నిందితులను పట్టుకోవాలి రికవరీ శాతాన్ని పెంచాలి. ప్రతి నేరస్థునికి శిక్ష పడేలా కేసులను పక్కా ఆధారాలతో నమోదు చేయాలని సూచించారు.ఎస్సీ, ఎస్టీ,మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతికన పరిష్కరించాలి.నేరాల నియంత్రణకు విసబుల్ పోలీసింగ్,నిరంతర పెట్రోలింగ్ తో పాటు, సాంకేతిక వ్యవస్థ కూడా ఉపయోగించుకోవాలి అన్నారు.బ్లూ క్లోట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహిస్తూ,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించి,ప్రజల సమస్యలను చట్టపరిదిలో తీర్చాలని,ప్రజావాణి, సి సి సి ద్వారా వచ్చిన పిటిషన్ లు త్వరితగతికన విచారణ జరిపి చట్ట పరిధిలో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి.దానికి సంబందించిన రిప్లై లను పంపించాలి. త్రీ లేయర్ పద్ధతి ద్వారా..ఎన్ బి డబ్ల్యు ఎస్ ఎగ్జిక్యూట్ చేయాలి. మొదట కమీషనరేట్ పరిధిలోని,రెండు రాష్ట్ర పరిధిలో,మూడవ లేయర్ లో ఇతర రాష్ట్రాలకు సంబంధించిన పెండింగ్ ఎన్ బి డబ్ల్యూ ఎస్ ను విభజించి,ఒక ప్రణాళిక ప్రకారం ప్రత్యేక టీమ్ లను ఏర్పాటు చేసి, ఎగ్జిక్యూట్ చేయాలని సిపి సూచించారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి,పేకాట, పిడిఎస్ రైస్, గుడుంబా,వైట్ కాలర్ నేరాలను,ఇతర చట్ట వ్యతిరేకమైన నేరాల అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా పెట్టాలి. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల విక్రయాలతో పాటు రవాణాకు పాల్పడుతున్న వారిపై నజరు పెట్టాలని, కేసులు నమోదు చేయాలని సిపి, అధికారులకు సూచించారు.ఈ ఆన్లైన్ జూమ్ మీటింగ్ లో పెద్ద పెల్లి,డిసిపి చేతన ఐపిఎస్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏసీపీ సిసియస్ వెంకటస్వామి,కమిషనరేట్ పరిధిలోని ఏసీపీలు,ఎ ఆర్ ఏసీపీ లు ప్రతాప్,సుందర్, ఇన్స్పెక్టర్ కృష్ణ ఐటీ అండ్ కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాంప్రసాద్,ఆర్ఐ దామోదర్,సంపత్, లు పాల్గొన్నారు.

# దీపావళి టపాసులతో జాగ్రత్తగా ఉండండి



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) అక్టోబర్ 30: భూపాలపల్లి జిల్లా 108 ఎగ్జిక్యూటివ్ మేనేజర్ మేరుగు నరేష్ యాదవ్, దీపావళి సందర్భంగా మాట్లాడుతు.. టపాసులు పేల్చడం అంటేనే పిల్లల్లో ఒక విధమైన ఉత్సహం, ఆనందం కలుగుతుంది. అలాగే టపాసులు కాలుస్తున్న సందర్భంలో పొరపాట్లు జరిగి ప్రమాదాలు గురయ్యే అవకాశం కూడా ఉంటుంది. టపాసుల వలన వచ్చే పోగ వల్ల శ్వాసకి సంబంధించిన కేసులు సగటుకంటే అధికంగా పెరిగే అవకాశం ఉంటుందని అన్నారు. ఉబ్బసం వంటి శ్వాస సమస్యలు ఉన్నవారు, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వృద్ధులు వారి పరిసరాల విషయంలో తగు జాగ్రత్తలను పాటించాలన్నారు. టపాసులు ఇంటికి బయట దూరంగా పేల్చాలని, అధికంగా పొగ వచ్చే టపాసులు కాల్చకపోవడం ఎంతో మేలు అని సూచించారు. టపాసులు పేలుస్తున్నప్పుడు శరీరానికి వదులుగా ఉండే నులు దుస్తులను ధరించాలని, కాళ్లకు తప్పనిసరిగా చెప్పులు ధరించాలని, చిన్న పిల్లలు టపాసులు పేల్చే సమయంలో పెద్దలు పక్కన ఉండేలా చూసుకోవాలని, అంతేకాక కంటి అద్దాలు, మాస్క్ ధరించాలని సూచించారు. ఎటువంటి ప్రమాదం జరిగిన లేదా కాలిన గాయాలు అయినా వెంటనే 108 ఎమర్జెన్సీ సిబ్బందికి సమాచారంను అందించాలని కోరారు. కాలిన గాయాలను సాధారణ చల్లగా ఉండే నీరు 10 నుండి 20 నిమిషాల వరకు పోయాలని, శుభ్రమైన గుడ్డతో గాయాలను కప్పి ఉంచాలని, కాలిన గాయాలకు వైద్యుని సలహా ప్రకారం ఆయింట్మెంట్ రాయాలని సూచించారు. దీపావళి పర్వదినం సందర్భంగా, భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి మండలంలో 108 సిబ్బందిని అందుబాటులో ఉంచడం జరుగుతుంది. ఎక్కడ ఏ ప్రమాదం జరిగినా వెంటనే 108 కి ఫోన్ చేసి సమాచారంను అందిస్తే వెంటనే ఘటన స్థలానికి వెళ్లి ప్రథమ చికిత్సను అందిస్తూ దగ్గరలోని ఆసుపత్రికి క్షేమంగా తరలిస్తాము. ఇట్టి విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలి అని భూపాలపల్లి జిల్లా 108 ఎగ్జిక్యూటివ్ మేనేజర్ మేరుగు నరేష్ యాదవ్ తెలిపారు.

# కోరుట్ల మున్సిపల్ లో భారీ కుంభకోణం బట్టబయలు

## – సమావేశాన్ని బాయ్ కాట్ చేసిన కౌన్సిలర్లు:

కోరుట్ల అక్టోబర్ 30 (నిజం చెపుతాం)రెండవ గ్రేడ్ మున్సిపల్ గా ఉన్న కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో గత పదేళ్లలో పట్టణ అభివృద్ధిని పక్కకు నెట్టేసి స్వార్థ ప్రయోజనాల కోసం ఇలాంటి కోరం కూడా సహకరించలేని సమావేశాలు ఎప్పుడూ కూడా జరగలేదని కౌన్సిలర్లు ఆరోపించారు. అధికారపక్షం ప్రతిపక్షం ఒకటై తీసుకున్న నిర్ణయాలు మున్సిపల్ నిబంధనలకు పూర్తి విరుద్ధంగా పట్టణ అభివృద్ధి కుంటు పడటంతో సుమారు గత 15 ఏళ్లుగా ప్రతి ఏటా వర్షాకాలంలో కోరుట్ల పట్టణానికి పై భాగంలో ఉన్న 9, 10, 11 వార్డులలో మద్దుల చెరువు గుండా వచ్చే వరద నీటితో మూడు వార్డుల్లోని రోడ్లు ధ్వంసమై మురికి కాలువలు కొట్టుకుపోయి ఇళ్లలోకి నీరు చేరి మూడు వార్డుల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతుంటారు. విద్యుత్తు స్తంభాలు చెడిపోవడం ద్వారా ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం కొనసాగిస్తారని అనేకమార్లు పాలకవర్గంతో మూడు వార్డులకు సంబంధించిన రోడ్డు బాగు చేయాలని కాలనీవాసులు రోడ్డెక్కి ధర్నా రాస్తారోకో నిర్వహించి మున్సిపల్ పాలకవర్గం, అధికారులతో మొరపెట్టుకున్న గాయత్రి బ్యాంక్ నుండి రైల్వే ట్రాక్ వరకు వెళ్లే త్రోవలో మూడు వార్డులకు సంబంధించిన రోడ్డు పట్టణంలో చాలా ముఖ్యమైనదని అలాంటి రోడ్డు నిర్మాణానికి కూడా సహకరించకుండా అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారని మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీద పవన్ ధ్వజమెత్తారు. 15 వ ఆర్థిక సంఘం ఫ్లడ్ గ్రాంట్ నిధులు పట్టణంలో ముఖ్యమైన ప్రధాన కూడళ్లలో అవసరం ఉందని జిల్లా కలెక్టర్ కు నివేదిక అందజేయకుండా వారికి అనుకూలమైన కౌన్సిలర్లు ఉండే కొన్ని ప్రదేశాలలో ఏర్పాటు చేసి వారి వార్డులలో మాత్రమే ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేసుకొని తప్పనిసరిగా అవసరం ఉన్న వార్డులలో ఏర్పాటు చేయకుండా అభివృద్ధిని అడ్డుకున్నారని ఇది సరికాదని ఆరోపించారు. మరిన్ని కూడాల్లలోని సమస్యలను జిల్లా కలెక్టర్, అధికారుల దృష్టికి తీసుకెళ్తే పట్టణంలోని చీకటిగా ఉండే ప్రాంతాలు విద్యుత్ కాంతులతో అందంగా కనబడేదని పేర్కొన్నారు. మంగళవారం కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశం లో హాజరైన కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు వైస్ చైర్మన్ అత్యవసర సమావేశంలోని కొన్ని అంశాలను వారికి నచ్చినట్లు చేసుకున్నారని హాజరు రిజిస్టర్లో సంతకం చేసి స్టేజి పైకి ఎక్కకుండా కౌన్సిలర్లతో కూర్చుని నిరసన వ్యక్తపరచి చైర్పర్సన్ మెజారిటీ కౌన్సిలర్లు వారికి నచ్చిన విధంగా కొన్ని అంశాలను రూపొందించి అవసరమున్న చోట కాకుండా అనవసరమైన చోట్ల అభివృద్ధి పనులు చేసే యోచనను అడ్డుకున్నామని వైస్ చైర్మన్ గడ్డమీద పవన్ కౌన్సిలర్లు సమావేశాన్ని బాయ్ కట్ చేశామని స్పష్టం చేశారు. అనేక వార్డులకు ఉపయోగపడే అభివృద్ధి పనులను అడ్డుకొని వారి ఇష్ట రాజ్యాంగ వారికి నచ్చిన చోట ప్రజలకు ఉపయోగం లేని చోట నిధులను దుర్వినియోగం చేస్తుంటారని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రభుత్వ, మున్సిపల్ నిబంధనల ప్రకారం వార్డు కౌన్సిల్ సభ్యులు అందరికీ ఒకే రకమైన న్యాయం ఉండేలా చూడవలసిన బాధ్యత చైర్పర్సన్, కమిషనర్ పై ఉందని వారు స్పష్టం చేశారు. ఇక ముందు ఎన్నడూ ఇలాంటి పార్టీలపరంగా వ్యక్తులను చూస్తూ వార్డు అభివృద్ధి కుంటూ పడడానికి మున్సిపల్ చైర్మన్, కమిషనర్ పాలకవర్గం కారణం కాకూడదని సూచించారు. అభివృద్ధి సంక్షేమం కోసం నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని సజ్జు,




సాబీర్, మురళి, ఉమారాణి, నజియాపహీం, రేష్మరఫీ, సుల్తానాబాబా, బట్టు రాధిక, పీర్ల సత్యం తదితరులు కలెక్టర్ కు ఇచ్చిన లేఖలో పేర్కొన్నారు.

### మొలుమూరి రాజ మురళి బారాసా నాయకులు...

కోరుట్ల మున్సిపల్ లో నిబంధనలకు విరుద్ధంగా నిధుల దుర్వినియోగం అవుతుందని చాలా రోజులుగా ఎవరికి వారే యమునా తీరే అన్న విధంగా చైర్పర్సన్ మెజారిటీ సభ్యులతో అవినీతికి పాల్పడుతున్నారని, అనేకమార్లు కౌన్సిలర్లు ఇదేంటని ప్రశ్నించిన ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. పట్టణంలోని అన్ని వార్డులకు ఒకే న్యాయం ఉండాలని పేర్కొన్నారు.

# వరి కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 30 (నిజం చెపుతాం)వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వరి నిర్దేశించిన మిల్లు లేదా గోదాము కు మాత్రమే వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలి – జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి.వానాకాలం వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ అత్యంత పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.బుధవారం ఉదయం కలక్టర్ ఛాంబర్ లో వరి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక నిర్దిష్టమైన గుర్తింపు సంఖ్య ఇవ్వాలని అదే విధంగా కొనుగోలు కేంద్రంలో వచ్చిన ధాన్యపు బస్తాల పై గుర్తింపు సంఖ్య ముద్ర వేయాలని సూచించారు. పౌర సరఫరాల శాఖ ద్వారా కొనుగోలు కేంద్రం నుండి కేటాయించిన మిల్లు కు గాని గోదాము కు గాని మాత్రమే ధాన్యం తరలించాలని అలా కాకుండా కొనుగోలు కేంద్రం నుండి తమకు ఇష్టం వచ్చిన మిల్లుకు ధాన్యం తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో కనీస మౌలిక వసతులు ఉండాలని తమ యంత్రాలు,తూకం యంత్రాలు అందుబాటులో ఉండాలని సూచించారు.దొడ్డు రకం ధాన్యం తమ శాతం17,సన్న రకం అయితే 14 శాతం తేమ కలిగి ఉండాలని సూచించారు.పంట కోతల ప్రారంభం కాగానే కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కావాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్,అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు,సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్,వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, మార్కెటింగ్ శాఖ అధికారి స్వరణ్ సింగ్,డి.యం.ఇర్ఫాన్,డి.పి యం అరుణ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు, ఆది శీనన్న ఆశీర్వాదంతో మార్కెట్ కమిటీ చైర్మన్ వరించేనా

చందుర్తి అక్టోబర్ 30(నిజం న్యూస్): చందుర్తి రుద్రంగి మండలాల్లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎవరికి వరించెనో అని మండలంలోని ప్రజలు ఎదురుచూస్తున్నారు.. ఈ మార్కెట్ చైర్మన్ పదవిలో మండలంలో మండలంలో ఐదుగురు బరిలో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. అందులో ఒకరైన యువ నాయకులు భీమరాజ్ కనకరాజ్ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా, శ్రీధర్ బాబు యువసేన అధ్యక్షుడిగా, 2013లో రామన్నపేట గ్రామ సర్పంచ్ గా, ఇప్పుడు రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా పనిచేస్తున్నారు. రామన్నపేట గ్రామ సర్పంచ్ గా ఉన్నప్పుడు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు ఆశీర్వాదంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేసి మంచి పేరు తెచ్చుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి 2013 లో ఒకే ఒక సర్పంచ్ గా ఉంటూ టీఆర్ఎస్ విధానాన్ని ఎండగడుతూ వచ్చారు. కాబట్టి రాష్ట్ర మంత్రివర్యులు శ్రీధర్ బాబు మరియు పొన్నం ప్రభాకర్ సహకారంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనన్న ఆశీస్సులతో చైర్మన్ వరిస్తాదని చందుర్తి మండల, వేములవాడ నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు...



# జె.ఎన్.టి.యు.కాలేజీలో వసతులు కల్పించాలి

### - జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 30 (నిజం చెపుతాం)బుధవారం జే ఎన్.టి.యు రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ అండ్ చీఫ్ ఇంజనీర్ వేంకటేశ్వర రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ను తన ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ వనపర్తి జిల్లాలో 2022 లో ప్రారంభమైన జె.ఎన్.టి యు ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న సమస్యలను కలక్టర్ తో వివరించారు.కళాశాల అభివృద్ధికి వంద కోట్లు పరిపాలన ఉత్తర్వులు మంజూరు అయినప్పటికినీ నిధులు ఇంకా విడుదల కాలేదని, సరైన నిధులు లేక విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించలేకపోతున్నామని కలక్టర్ దృష్టికి తెచ్చారు.స్పందించిన కలెక్టర్ ఫైల్ వివరాలు ఇవ్వాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుతో పాటు మౌలిక వసతుల కల్పనలో తనవంతు కృషి చేస్తానని చెప్పారు.కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.వి.ఎస్.రాజు,వైస్ ప్రిన్సిపాల్ రామ్ నరేష్ సైతం పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు దీపావళి శభాకాంక్షలు

### - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 30 (నిజం చెపుతాం)దీపావళి అమావాస్య పండగ సందర్భంగా వనపర్తి జిల్లా ప్రజలకు పోలీసు అధికారులకు సిబ్బందికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండుగలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా కుటుంబ సభ్యులతో సంతోషంగా ప్రశాంతమైన వాతావరణంలో పండగ జరుపుకోవాలని ఆయన ప్రజలను కోరారు.దీపావళి సందర్భంగా పిల్లలు,పెద్దలు తేడాలేకుండా టపాసులు కాల్చే సమయంలో మహిళలు, పిల్లలు జాగ్రత్తలు పాటించాలని, పిల్లలపై నిఘా ఉంచాలని ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాల బారిన పడే అవకాశాలు ఉంటాయని ఆయన తెలిపారు

# టపాసులు కాలుస్తూ జాగ్రత్తలు తీసుకోవాలి

### - పెద్దల సమక్షంలోనే చిన్నారులు టపాసులు కాల్చాలి...
### - కండ్లు పోతే జీవితాంతం అందత్వమే...
### - ఎస్డి హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని...




గండిపేట్, అక్టోబర్ 30 (నిజం చెపుతాం): దీపావళి పండుగ అందరూ కలిసి పలు జాగ్రత్తలు తీసుకోవాలని కుటుంబ సభ్యులందరూ సంతోషంగా పండుగను జరుపుకోవాలని సరోజినీ దేవి కంటి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మోదిని, ఆర్ ఎం ఓ నజఫి బేగం లు తెలిపారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ దీపావళి పండుగ టపాసులు కాలుస్తున్న సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా మానవునికి కళ్ళు ప్రధానమైనవి అని ఆ కండ్లు లేకుంటే జీవితాంతం అంధత్వం గా మారుతుందని అందుకోసం పలు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. టపాసులు కాలుసు ప్రమాదవశాత్తు పేలితే, కంట్లోని నిప్పురవ్వలు పడి కళ్ళు పోయే అవకాశం ఉందని అందుకోసం పెద్ద పెద్ద బాంబులు కాల్చవద్దని పేర్కొన్నారు. ముఖ్యంగా చిన్నారులు టపాసులు కాలుస్తూ కళ్ళు పోయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని అందుకోసం పిల్లలు కాలుస్తున్న సమయంలో పెద్దలు దగ్గరుండి చూడాల్సిన బాధ్యత ఉందని వారు పేర్కొన్నారు. అనుకోకుండా ప్రమాదం జరిగి, నిప్పురవ్వలు కళ్ళలో పడితే వెంటనే చికిత్స కోసం మెహిదీపట్నంలోని సరోజినీ దేవి కంటి ఆసుపత్రి 24 గంటలు తెరిచే ఉంటుందని దీనికోసం ఈనెల 30, 31, నవంబర్ ఒకటో తేదీ వరకు స్పెషల్ టీం ను ఏర్పాటు చేసినట్లు, డాక్టర్ల బృందం అందుబాటులో ఉంటారని వారు తెలిపారు. అంతేకాకుండా అత్యవసర సేవలు కూడా కల్పించినట్లు తెలిపారు. అందుకోసం ముందస్తుగానే కంట్లోని నిప్పురవ్వలు పడకుండా పలు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, కండ్ల అద్దాలు పెట్టుకొని టపాసులు కాల్చాలని పేర్కొన్నారు. అంతే కాకుండా లూజుగా ఉండే బట్టలను వేసుకోవాలని తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ నిరుపేద కుటుంబానికి సహాయం చేస్తుంది



జూబ్లీహిల్స్ అక్టోబర్ 30 ( నిజం చెపుతాం ) కార్పొరేటర్ సీఎన్ రెడ్డి లబ్ధిదారుల కుటుంబానికి ?2.10 లక్షలు పంపిణీ చేశారు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రహమత్ నగర్ డివిజన్ ఆరోగ్యనగర్ బస్తీకి చెందిన ముదావత్ ఝాంప్ల కి లబ్ధిదారు కుటుంబ సభ్యులకు కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ?2.10 లక్షలు పంపిణీ చేశారు అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న లబ్దిదారు కుటుంబానికి సీఎన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో సాయం అందింది సీఎంఆర్ఎఫ్ పేదలకు ఒక వరం అని సీఎన్ రెడ్డి అన్నారు ఆపదలో ఉన్నవారికి రేవంత్రెడ్డి ప్రభుత్వం అండగా నిలుస్తోంది అని రహమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు హాజరయ్యారు.

# పాపి రెడ్డి కాలనీ రైల్ అండర్ ఓవర్ బ్రిడ్జి క్లీనింగ్ పనులను పరిశీలించిన మారబోయిన రవి యాదవ్.





శేరిలింగంపల్లి, అక్టోబర్ 30 ( నిజం చెపుతాం ) : – శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని పాపిరెడ్డి కాలనీ రైలు ఓవర్ ఆర్ యు బి బ్రిడ్జ్ ని పరిశీలించి ఆ సమస్య గురించి బిఆర్ఎస్ యువ నాయకుడు మారబోయిన రవి యాదవ్ టిఆర్ఎస్ కార్యకర్తలతో కాలనీవాసుల అందరి తో కలిసి నాలుగు రోజుల క్రితం డిప్యూటీ జోనల్ కమిషనర్ ముకుంద రెడ్డికి వినతి పత్రం అందజేశారు వారు దానికి స్పందించి వెంటనే పాపిరెడ్డి కాలనీ రైలు ఓవర్ బ్రిడ్జి సమస్యను పై అధికారులు జిహెచ్ఎంసి సిబ్బందితో బ్రిడ్జ్ లోపల మురుగునీటిని తొలగించి, అందులో నీ వ్యర్థాలను చెత్తాచెదారాన్ని బయటకు తీసి పరిశుభ్రంగా ఉండే విధంగా జిహెచ్ఎంసి సిబ్బంది ని నియమించి ఈ సమస్యను పరిష్కరిస్తున్నారు,అదేవిదంగా. వారం రోజులతరువాత బ్రిడ్జి కింద నుండి వాహనాల రాకపోకలు జరుగుతాయని మారబోయిన రవి యాదవ్ ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, సీనియర్ నాయకులు, పాపిరెడ్డి కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీ గంగన్నవేనీ ప్రవళిక




రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 30, (నిజం చెపుతాం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గీతానగర్ సిరిసిల్ల విద్యార్థినీ గంగన్నవేనీ ప్రవళిక ఉష రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపి కయ్యారు. 68వ ఎస్జి.ఎఫ్ (స్కూల్ గేమ్ ఫెడరేషన్) పోటీలకు ఎంపిక నవంబర్ రెండు మూడు తేదీలలో మెహబూబద్ లో ఈ పోటీలు జరుగును విద్యార్థినీ నీ ప్రధానోపాధ్యాయురాలు లోకిని శారద విద్యార్థిని సర్టిఫికెట్, మెడల్ తోటి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాద్యాయులు రాధరాణి, తిరుపతి, వ్యాయామ ఉపాధ్యాయుడు తడుకల సురేష్, వడ్నాల శ్రీనివాస్ విద్యార్థినీని అభినందించారు.

# వినోద్ రెడ్డి తెలంగాణలో అలలు సృష్టిస్తున్న ఐటీ పారిశ్రామికవేత్త




జూబ్లీహిల్స్ అక్టోబర్ 30 నిజం చెపుతా%శీ% ప్రతినిధి వినోద్ రెడ్డి చిన్న వయసులోనే అద్భుతమైన విజయాలు సాధించిన వ్యక్తి కరీంనగర్లో జన్మించిన ఆయన హైదరాబాద్కు వెళ్లి తెలంగాణ ఉద్యమంలో కీలక నేతగా ఎదిగారు వినోద్ తండ్రి సివిల్ కాంట్రాక్టర్ ఇది అతని వ్యవస్థాపక స్ఫూర్తిని ప్రభావితం చేసి ఉండవచ్చు వినోద్ తన సొంత సాఫ్ట్వేర్ కంపెనీ ఐరిస్ ఐటి సొల్యూషన్స్ను ప్రారంభించాడు ఇది మూడు సంవత్సరాలలో అద్భుతమైన విజయాన్ని సాధించింది 50-100 మందికి ఉపాధి కల్పించింది వినోద్ సాధించిన విజయాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది అతను ఉత్తమ వ్యాపారవేత్తగా విల్లోని ప్యారడైజ్లోని కలాం ఘాట్ బీచ్లో నేషనల్ బిజినెస్ లీడర్ అవార్డును అందుకున్నాడు అతని కంపెనీ ఐరిస్ ఐటిన సొల్యూషన్స్ కూడా ఉత్తమ కంపెనీగా అవార్డు పొందింది వినోద్ తన కంపెనీని ఇతర దేశాలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు ఐటి లో తాజా సాంకేతికతను ఉపయోగించుకుంటాడు అతని లక్ష్యాలు ప్రతిష్టాత్మకమైనవి అతని విజయం అతనికి చాలా మంది నుండి ప్రశంసలను సంపాదించింది వినోద్ నైపుణ్యం ఐట్ని ఉద్యోగాలు ఐటిక అవసరాలు మరియు ఐటిల ప్రాజెక్ట్లు అలాగే ఈ రంగంలో అత్యాధునిక సాంకేతికతను అభివృద్ధి చేయడం ఈ కార్యక్రమాం లో పాల్గొన్న వారు టాక్స్ ఫైలింగ్ ఇండియా ఫౌండర్ సి ఈ ఓ సినివాస్ చిల్లూరు ప్రపంచం పర్యావరనా సంస్థ అధ్యక్షుడు డాక్టర్ భద్ర ప్రపంచం పర్యావరనా సంస్థ ఫూల్స్ డైరెక్టర్ డాక్టర్ ఏ జోష్ణ రావు వెంకట్ భాగ్యాన్ ఈతర దేశాలకు చే%శీ%దిన ప్రతినిధులు జాతీయ స్థాయి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన ఎ.ఏం.సి డైరెక్టర్ ను సన్మానం చేసిన రైతులు, హమాలీ సంఘం కార్మికులు



ఇల్లంతకుంట అక్టోబర్ 30(నిజం చెపుతాం) ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వెల్జిపూర్, ఓగులాపూర్ వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఫ్యాక్స్ డైరెక్టర్ నాయిని నవీన్ కుమార్, ఎ.ఏం.సి డైరెక్టర్ కంకణాల రాంప్రసాద్ కలిసి ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనతరం నూతన ఎ.ఏం.సి డైరెక్టర్ కంకణాల రాంప్రసాద్ ను రైతులు, హమాలీ సంఘాలు కార్మికులు సన్మానించారు.రైతులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు..

## శేరిలింగంపల్లి నారాయణ పాఠశాలలో ఘనంగా దీపావళి వేడుకలు



శేరిలింగంపల్లి, అక్టోబర్ 30 ( నిజం చెపుతాం ) : – దీపావళి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నారాయణ స్కూల్ ఏజీఎం వేణుగోపాల్. దీపావళి వేడుక సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడానికి విద్యార్థుల మధ్య ఐక్యతను పెంపొందించడానికి నిదర్శనం ఎ జి యం వేణుగోపాల. శేరిలింగంపల్లి నారాయణ పాఠశాల, సిబ్బంది మరియు విద్యార్థులతో కలిసి దీపావళి పండుగను ఆనందంగా ఉత్సాహభరితమైన సంబరం దీపావళి యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ, సాంస్కృతిక అవగాహన మరియు సమాజ బంధాన్ని ప్రోత్సహిస్తుంది. విద్యార్థుల సాంప్రదాయ వస్త్రధారణ అందరినీ ఆకట్టుకున్నది. ప్రిన్సిపల్ గుణవతి పట్నాయక్ మాట్లాడుతూ, చీకటిపై వెలుగు సాధించిన విజయాన్ని, చెడుపై మంచిని సూచిస్తుంది అని తెలియజేసారు. 14 సంవత్సరాల వనవాసం తర్వాత రాముడు తిరిగి వచ్చినందుకు జరిపే సంబరాలు ప్రేమను, దయ, మరియు ఐక్యతను పొందుపరుస్తుంది అన్నారు.ముఖ్య అతిథిగా పాల్గొన్న,ఎ జి యం వేణుగోపాల్, మాట్లాడుతూదీపావళి మనకు విలువైన జీవిత పాఠాలను బోధిస్తుంది మంచి విజయం, కుటుంబం యొక్క ప్రాముఖ్యత ప్రేమ వెలుగును పంచడం మేము దానిని అందించడానికి గర్విస్తున్నాము. ఈ విలువలను మా విద్యార్థులకు అందించడానికి ముందు ఉంటాము అని తెలియజేసారు. అంతేకాకుండా, దీపావళి వేడుక సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడానికి విద్యార్థుల మధ్య ఐక్యతను పెంపొందించడానికి నిదర్శనం.అని వివరించారు.ఈ కార్యక్రమంలో, ప్రిన్సిపల్ గుణవతి పట్నాయక్ , వైస్ ప్రిన్సిపల్స్ ఉషా కిరణ్ , ఉమ , రీజినల్ ఇన్చార్జి సత్య నారాయణ , ఉపాధ్యాయునీ ఉపాద్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పి ఏ సి చైర్మన్ అరికెపూడి గాంధీనీ కలిసిన గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి, అక్టోబర్ 30 ( నిజం చెపుతాం ) : – గచ్చిబౌలి డివిజన్ లో మౌలిక వసతుల కల్పన కు నిధులు మంజూరు చేయాలని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ నీ కోరిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం,గోపనపల్లి తండాకు చెందిన సీనియర్ నాయకులు,కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులు ఈ రోజు గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన సి సి రోడ్డు,యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని,మంచి నీటి వసతిని మెరుగుపర్చాలని, విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడలని,పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డిని కోరారు.దీనికి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని,త్వరలోనే డివిజన్ లో పర్యటిస్తానని,గచ్చిబౌలి డివిజన్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని.దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, డ్రైనేజి వ్యవస్థను, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అదేవిధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ,ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు కృష్ణ ముదిరాజ్ ,రంగారెడ్డి జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు నరేందర్ ముదిరాజ్, గచ్చిబౌలి డివిజన్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంజీవ ,గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు దయాకర్, గోపనపల్లి తండా వడ్డెర సంఘం అధ్యక్షులు శ్రీరాములు, సీనియర్ నాయకులు నరేందర్ యాదవ్,శ్యామ్ యాదవ్,యాదయ్య,ఆంజనేయులు,శ్రీశైలం, ప్రకాశ్ నాయక్,వేణు ప్రవీణ్ గౌడ్,దుర్గ రామ్,ఎల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## మియాపూర్ లో భారీగా గంజాయి పట్టివేత ముగ్గురు అరెస్ట్...



శేరిలింగంపల్లి, అక్టోబర్ 30 ( నిజం చెపుతాం ) : – మియాపూర్ లో గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు సభ్యుల ముఠా పట్టుబడింది. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం ఉదయం మియాపూర్ మెట్రో స్టేషన్ కల్వరి టెంపుల్ రోడ్డు లో మియాపూర్ పోలీసులు, ఎస్వోటీ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో మహీంద్రా కారులో 21 కిలోల గంజాయిని ఒరిస్సా నుండి హైదరాబాద్ కి తరలిస్తుండగా పట్టుకున్నారు . ముగ్గురు నిందితులు అందులో ఒరిసాకు చెందిన ఇద్దరు, హైదరాబాదుకు చెందిన ఒకరిని గుర్తించారు. ప్రధాన నిందితుడు పరారీలో ఉన్నాడు. కారుతో పాటు గంజాయిని స్వాధీనం చేసుకొని ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నారు.

## స్కాలర్షిప్స్ ప్రభుత్వం పెటే భిక్ష - కాదు విద్యార్థుల హక్కు..



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 ( నిజం న్యూస్) ఏ బి వి పి నారాయణపేట ఆధ్వర్యంలో పెండింగ్ ఉన్న 7800 కోట్ల ఫీజు రియంబమెంట్ మరియు స్కాలర్షిప్ లను విడుదల చేయాలనీ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా ఏ బి వి పి నారాయణపేట జిల్లా కన్వీనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని కలశాలలకు రావాల్సిన ఫీజు రీయంబర్మెంట్ స్కాలర్షిప్ లు దాదాపు 7800కోట్లు పెండింగ్ లో ఉన్నాయి. దీని కారణంగా వివిధ కళాశాలలో చదువుతున్న పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు అనేక రకాల ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది.గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఎంతో మంది విద్యార్థులు విద్య కు దూరం కావాల్సిన పరిస్థితి మరోవైపు తెలంగాణ లో నూతనంగా ఏర్పాటు అయిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను పట్టించుకున్న పాపాన పోలేదు కనీసం మద్య శాఖ కు మంత్రి ఉన్నాడు కానీ – విద్యా శాఖకు మంత్రి లేకపోవడం రాష్ట్ర ముఖ్యమంత్రి కి విద్యారంగం మీద ఉన్న చిత్త శుద్ధి అర్థం అవుతుంది. ఈ ప్రభుత్వంతో విద్యార్థులకు ఎలాంటి న్యాయం జరగడం లేదు. స్కాలర్షిప్ లు రాని కారణంగా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్ళాలి అంటే సర్టిఫికేట్ అవసరం కానీ కలశాల యాజమాన్యం ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికేట్ ఇస్తామని విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. గత కొన్ని రోజులుగా ప్రవేటు యాజమాన్యం రోడ్డెక్కి ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తున్నారు అయిన ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వానికీ సోయి లేకుండా పోయింది.కాబట్టి విద్యార్థులకు న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఏ బి వి పి డిమాండ్ చేయడం జరుగుతుంది.లేని పక్షంలో విద్యార్థుల పక్షాన తప్పకుండా ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని అలాగే పెండింగ్ లో ఉన్న 7800 కోట్లు స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయకపోతే సెక్రటేరియట్ ముట్టడిస్తామని ఏ బి వి పి నారాయణపేట హెచ్చరిస్తుంది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇంతియాజ్,వినయ్ కుమార్,కర్ణాటక యూనివర్సిటీ సభ్యులు చైత్ర, లక్ష్మణ్,చరణ్,వివేకానంద, వెంకటేష్, మొలాలి, అభిరామ్, భరత్, నగర సహ కార్యదర్శి వెంకటేష్, క్రాంతి, సిద్ధు... విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

## రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ - పీజురియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం అక్టోబర్ 30 (నిజం చెపుతాం న్యూస్) వినూత నిరసనస్మశాన వాటికలోని సమాధికి వినతి పత్రం అందచేసిన ఏ ఐ ఎస్ బి%ఒ% బీసీ విద్యారిసంఘాం నాయకులుబాన్సువాడ : తెలంగాణ రాష్ట్రంలో గత మూడున్నర సంవత్సరాలుగా విద్యార్థులకు రూ.6 వేల కోట్లు పెండింగ్లో ఉన్నాయని,వాటిని వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏ ఐ ఎస్ బి బిసి విద్యార్థి సంఘాం నా యకులు బైరాపూర్ రవీందర్ గౌడ్,నిఖిల్ గౌడ్,దత్తు వారు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు బాన్సువాడ పట్టణంలోని స్మశాన వాటికలోని సమాదికి వినతిపత్రం అందచేశారు.మరియు స్కాలర్షిప్ %ఒ% పీజురియంబర్స్మెంట్ అందకపోవడంతో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.నిధులు విడుదల చేసినట్లు బడ్జెట్ రిలీజ్ ఆర్డర్లు (బీఆర్ఓ) టోకెన్ నంబర్లు ఇస్తున్నారు తప్ప అవి విద్యార్థులు,ప్రిన్సిపాళ్ల బ్యాంకు ఖాతాల్లో జమ కావడం లేదని వారు అన్నారు.2021-22, 2022-23 విద్యా సంవత్సరాలకు సంబంధించిన పెండింగ్ బకాయిలతోపాటు ప్రస్తుత ఏడాది ఫీజు రీఎంబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని,అవి రాకపోవడం వల్ల బోధన, బోధనేతర సిబ్బందికి వేతనాలు చెల్లించలేకపోతునరని వారు పేర్కొన్నారు.లేని యెడల మా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అసెంబ్లీని ముట్టడించగలమని వారు హెచ్చరించారు....ఈ సమావేశంలో ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ (%దీజ.ఖా%) బీసీ విద్యార్థి సంఘాం ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దత్తు జిల్లా నాయకులు నిఖిల్ గౌడ్,బాన్సువాడ మండల అధ్యక్షులు రాఘవ,మహేందర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారులి.

## బిజెపి సభ్యత్వం విజయవంతం చేద్దాం



పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి షాద్ నగర్ నిజం చెపుతాం అక్టోబర్ 30బిజెపి సభ్యత్వం విజయవంతం చేద్దామని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఈరోజు కొందుర్గు మండల బిజెపి సభ్యత్వ ప్రముఖ్ చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పాత ఆగిరాల, కొత్త ఆగిరాల,, లాలపేట్, చిన్న ఉమ్మెంతాల, ముట్పూర్, టేకులపల్లి, మహాదేవ్, పూర్,పులుసు మామిడి, శ్రీరంగాపూర్ గ్రామాలలో12 పోలింగ్ బూత్ లలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి హాజరు కావడం జరిగింది.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 31 వ తేదీతో సభ్యత్వ నమోదు చివరి తేదీ కనుక ప్రతి ఒక్కరు బిజెపి సభ్యత్వ నమోదు చేసుకొని నరేంద్రమోదీ నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. ప్రతి పోలింగ్ బూత్ లలో ఇద్దరు క్రియాశీలక సభ్యులు కావాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు గమనించి బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు

## బస్టాండ్ సమీపంలోని వైన్స్ పర్మిట్ రూమ్ తొలగించాలని బీజేవైఎం డిమాండ్

కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం అక్టోబర్ 30 (నిజం చెపుతాం న్యూస్) భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఆధ్వర్యంలో బిచ్కుంద మండలంలోని బస్టాండుకు అతి దగ్గర సమీపంలో ఉన్న వైన్స్ మరియు పర్మనెంట్ రూమును వెంటనే తొలగించాలని వేరే ఎక్కడైనా పర్మిషన్ ఇవ్వాలని కోరుతూ బిచ్కుంద మండల ఎక్స్ఛేంజ్ సిఐ గారికి, బిచ్కుంద మండల తాసిల్దారు గారికి, బిచ్కుంద మండల ఎస్సై గారికి బీజేవైఎం యువమోర్చ ఆధ్వర్యంలో మెమోరాణం ఇవ్వడం జరిగినది. భారతీయ జనతా పార్టీ యువ మొర్చ కామారెడ్డి జిల్లా సెక్రెటరీ శేట్టిపల్లి విష్ణు మాట్లాడుతూ బస్టాండ్ సమీపంలో వైన్స్ మరియు పర్మిట్ రూమ్ ఉండడం వలన బస్టాండ్ లో స్త్రీ మూర్తులు మరియు కళాశాల, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో బస్ కోసం వెయిట్ చేస్తున్నప్పుడు మద్యం మత్తులో తాగి అధిక స్పీడుతో బస్టాండ్ నుంచి వెళ్తూ యాక్సిడెంట్ చేయడం మరియు తాగిన మత్తులో దొంగతనాలు చేయడం అఘత్యమైన ఘటనలు జరుగుతున్నాయి కాబట్టి పబ్లిక్ ప్లేస్ లో నుంచి ఈ వైన్స్ మరియు పర్మనెంట్ రూమ్ తొలగించి పబ్లిక్ లేని దూర ప్రాంతంలో ఈ వైన్స్ లకు పరిమిషన్ ఇవ్వాలని లేని యెడల భారతీయ జనతా పార్టీ యువ మొర్చ ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందని హెచ్చరిస్తున్నాం కావున ప్రజలకు చాలా ఇబ్బందికరమైనటువంటి ఈ వైన్స్ ,పర్మినెంట్ రూమును తొలగించి మాకు సహకరించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ యువ మోర్చా బిచ్కుంద మండల అధ్యక్షుడు గుడాల గంగారాజ్, భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జాదవ్ పండరి, బీజేవైఎం బిచ్కుంద మండల సెక్రెటరీ బాలు కల్లాలి, బీజేవైఎం కార్యకర్త మనోహర్ పటేల్, రమేష్ ఓబీసీ మేకల రమేష్, తదితరులు పాల్గొన్నారు

## భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 30( నిజం చెబుతాం)ఎరుకల బస్తి మరియు రవీంద్ర నగర్ కాలనీ మురుగునీటి సమస్య పరిష్కారానికి సుమారు 7 లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేకర్ తో కలిసి పనులు ప్రారంభించడం జరిగింది. అలాగే ఎరుకల బస్తీలో మిగిలిన అన్ని డ్రైనేజీ సమస్యలను తొందర్లోనే పరిష్కరించి రోడ్లు కూడా వేయిస్తామని ఎమ్మెల్యే తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం సతీష్ కుమార్ మేనేజర్ సిరాజ్ స్థానిక టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## షాద్ నగర్ పరిగి రోడ్ లో డివైడర్ను ఢీకొని వ్యక్తి మృతి



షాద్ నగర్ నిజం చెపుతాం అక్టోబర్ 30 తుంపల్లి గ్రామానికి చెందిన గట్టుపల్లి యాదయ్యగా గుర్తింపు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం తూంపల్లి గ్రామానికి చెందిన గట్టుపల్లి యాదయ్య షాద్ నగర్ పట్టణం లో పరిగి రోడ్డులో %ఆఅటఅ% బావర్చి ముందర డివైడర్ను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు అక్కడే ఉన్నటువంటి స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలింపు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసి గొంగడి రుమాలు శాలువాతో సన్మానించిన కురుమ సంఘం నూతన కమిటీ





మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్30( నిజం చెబుతాం)ఉప్పల్ కురుమ సంఘం నూతనంగా ఎన్నికైనకమిటీ ( అనుబంధ కమిటీలు )ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి గొంగడి ,రుమాలు ,శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీరప్ప స్వామి గుడి ప్రాంగణంలో కళ్యాణ మండపం ఏర్పాటు కు సహాయం చేస్తాను అన్నారు. వేలుగుట్ట చైర్మన్ జన్ని రఘు కురుమ, సోము బాలమని , కమిటి సభ్యులందరిని ఎమ్మెల్యే శాలవతో సత్కరించారు ఇట్టి కార్యక్రమంలో కమిటి సభ్యులు. గోరిగే మల్లేష్ కురుమ.రేవు కృష్ణ కురుమ .గోరిగే పెద్ద మల్లేష్ కురుమ .కొల్లు ఐలయ్య కురుమ నూతన అధ్యక్షులు చిందం వెంకటేశ్ కురుమ. కార్యనిర్వాహక అధ్యక్షులు బర్ల కృష్ణ కురుమ.ఉపాధ్యక్షులు కొండ్ర హనుమంతు కురుమ, ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ కురుమ. కర్రే శ్రీనివాస్ కురుమ కోశాధికారి శాగ పెంటయ్య కురుమ,ఉప్పల్ కురుమ యువత కమిటి అధ్యక్షులు ముత్యంగారి రాకేష్ కురుమ. ప్రధాన కార్యదర్శి కరికే మహేష్ఉప్పల్ కురుమ మహిళ కమిటీ ఉపాధ్యక్షురాలు ముత్యంగారి లత కురుమ, ప్రధాన కార్యదర్శి కెమిడి ఇందిర కురుమ. తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసిన చక్రిపురం శ్రీ లక్ష్మీప్రయిడ్ కాలనీ వాసులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 30 ( నిజం చెబుతాం )ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి మంజూరు ఐన రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జోనల్ కమిషన్ ని అడగగా వెంటనే పనులు ప్రారంభించాలని జోనల్ కమిషన్ మునిసిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ చక్రిపురం శ్రీ లక్ష్మీప్రయిడ్ కాలనీ అధ్యక్షులు ఆర్ సుధాకర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి మామిడి జంగారెడ్డి కోశాధికారి పి నర్సింహారెడ్డి ,సలహాదారు లింగా రామచందర్ ,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కె శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ హోమియో జహంగీర్ బాబా ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి



### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ అక్టోబర్ 30 ( తెలంగాణ పత్రిక )డాక్టర్ హోమియో జహంగీర్ బాబా ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. డాక్టర్ హోమియో జహంగీర్ బాబా 115 వ జయంతి సందర్భంగా డాక్టర్ ఏఎస్ రావు నగర్ లోని డాక్టర్ హోమియో జహంగీర్ బాబా ఫంక్షన్ హాల్ వద్ద ఆయన విగ్రహాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి ఇద్దరికి తీవ్రగాయాలు



అల్లాదుర్గం అక్టోబర్ 30 (నిజం చెపుతాం ) అల్లాదుర్గం.. అల్లాదుర్గం సమీపంలోని జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలు అయిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసుల స్థానికులు కథనం ప్రకారం తమ సమీప బంధువుల అంత్యక్రియల నిమిత్తం గౌరవం నుండి హైదరాబాద్ కు తన భార్యతో పాటు బైక్ పై తిరిగి వస్తున్న కోరుబోయిన అంజయ్య, అల్లాదుర్గం శివారులోని 161 జాతీయ రహదారి పై ప్రయాణిస్తుండగా ముందుగా వెళుతున్న లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో బైక్ నడుపుతున్న అంజయ్య, భార్య సవిత ట35ఱ అక్కడికక్కడ మృతి చెందగా, బైక్ పై ఉన్న అంజయ్య, తన తమ్ముడి కుమారుడు చరణ్ కు తీవ్ర గాయాలైనట్లు ఎస్సై ప్రవీణ్ రెడ్డి తెలిపారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.%శ్రీ

## ఆయుకట్టు దారుల సమావేశం. రసాభాస...



చర్ల అక్టోబర్ 30 (నిజం న్యూస్ ) తాలిపేరు నుంచి యాసంగి పంట కు సాగు నీటీ విడుదలపై సత్యనారాయణ పురం రైతు వేదికలో మంగళవారం జరిగిన ఆయకట్టుదారుల సమావేశం రసాబాస గా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. గత ఏడాది యాసంగి పంటకు రొటేషన్ పద్ధతి పై రెండవ జోన్ కు సాగునీరు విడుదల చేయాల్సి ఉన్నప్పటికీ కాలువ పనులపై అధికారులు సూచనతో ఆనాడు సాగునీటి సరఫరాను నిలిపివేశారు ఎన్నికల కోడ్ నేపథ్యంలో కాలువ పనుల్లో జాప్యం జరిగింది. దీంతో ఈ ఏడాది యాసంగి పంటకు సాగునీటి విడుదల సాధ్యం కాదని సమావేశం లో అధికారులు పేర్కొనడం పై ఆ నిర్ణయాన్ని రైతులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఎలాంటి పరిస్థితుల్లో సాగునీరు విడుదల చేయాల్సిందేనని రైతులు పట్టుబట్టారు.. యాసంగికి సాగు నీరు ఇవ్వాల్సిందే అని నిరసన చేశారు. చివరకు ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు కల్పించుకొని అధికారులు తో చర్చించారు. మార్చి 31 వరకు యాసంగిలో ఆరుతడి పంటలకు సాగునీరు అందించేలా సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. చర్ల మండలం దేవరపల్లి నుండి దుమ్మగూడెం మండలం నందుల చెలక వరకు సుమారు 12వేల ఎకరాలకు వేసంగి పంటకు సాగునీరు అందించే దిశగా కృషి చేస్తామని అన్నారు ఈఈ. రాంప్రసాద్ తెలిపారు ఈ సమావేశంలో , డీఈలు తిరుపతి, మధుసూదన్ రావు, ఏఈలు ఉపేందర్, ఏ ఈ ఓ కీర్తి, చర్ల, దుమ్ముగూడెం మండలాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యారు.

## హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ చట్టాలపై అవగాహన



తల్లాడ అక్టోబర్ 30 (నిజం చెప్తాం) ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా కల్లూరు మండలం నందు మానవ హక్కులు వినియోగదారుల హక్కులు సమాచార హక్కు చట్టం ఫోక్స చట్టం తదితర చట్టములపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నందుకు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ అధ్యక్షురాలు శ్రీమతి ఎనుముల రుక్మిణి మరియు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ శ్రీ తేల్లూరి చిన్న యేసు లను కల్లూరు మండల తహసిల్దార్ పని ప్రదేశమునలో మహిళ లైంగిక వేధింపుల నిరోధక కమిటీలో నియమించడం జరిగినది. ఈ సందర్భంగా పై ఇరువురు మాట్లాడుతూ హ్యూమన్ రైట్స్ పౌండేషన్ టీం వారికి ప్రభుత్వ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది

## దుద్దుటూరు రాంబాయమ్మ జ్ఞాపకార్థం ఫ్రీజర్ బాక్స్(ఐస్ బాక్స్)ను గ్రామ పంచాయతీకి అందించారు



అక్టోబర్ 30(నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధివైరా నియోజకవర్గంలోని జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు తల్లి గారైన దుద్దుకూరి రాంబాయమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి అమ్మగారి పేరు మీద ఐస్ బాక్స్ ను గ్రామపంచాయతీకి అందించడం జరిగిందిఈ కార్యక్రమంల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లేళ్ల వెంకట్ రెడ్డిదుద్దుకూరి మధుసూదన్ రావు,దుద్దుకూరి నరసింహారావు,దారావతు రాంబాబు,కృష్ణయ్య,శీను, పుల్లారావు, భూపతిరావు,కామేశ్వరరావు, నాగేశ్వరరావు,నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,గ్రామస్తులు, పెద్దల,తదితరులు పాల్గొన్నారు.

## సింగారెడ్డిపాలెం సంబంధించిన వడ్లు కొనుగోలు



పాలేరు:నెలకొండపల్లి న్యూస్ అక్టోబర్ 30(నిజం చెపుతాం) నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈరోజు సింగారెడ్డి పాలెం సంబందించిన ఒడ్లకొనుగోలు కేంద్రం %ఱజమీ% అధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి నాగేశ్వరి,మాజీ సర్పంచ్ వంగవేటి నాగేశ్వరరావు,మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న,కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లిఖార్జున్ రావు ,రైతు బూక్యా రవి, పాల్గొన్నారు

# భగత్ సింగ్ నగర్ కాలనీ పేదలకు పట్టాలు ఇవ్వండి

**- భగత్ సింగ్ నగర్ పేదలందరికీ పట్టాలు ఇవ్వాలి కాలనీకి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలి,,సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ అక్టోబర్ 30 ( నిజం చెబుతాం) మేడిపల్లి మండలం పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ భగత్ సింగ్ నగర్ కాలనీలో సిపిఐ పార్టీ మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో జె లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి%డ% కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొనడం జరిగినది. సిపిఐ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి గుడిసె గుడిసె సందర్శించి గుడిసె వాసులు పడుతున్న సమస్యలు తెలుసుకోవడం జరిగినది.తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ సర్వే.నెం 48, భగత్ సింగ్ నగర్ కాలనీలో దాదాపు 20 సంవత్సరాల నుండి దాదాపు 150 పేద కుటుంబాలు నివాసం ఉంటున్నారని. వారిలో కొంతమందికి పట్టాలు ఇచ్చారని మిగతా వారికి సైతం తక్షణమే పట్టాలి ఇవ్వాలని కాలనీ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. మేడిపల్లి మండలంలో ప్రభుత్వ భూముల్లో కబ్జాలు చేసినటువంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని మరియు మండలంలో ఉన్న చెరువులు వాటి యొక్క విస్తీర్ణము మరియు బఫర్ జోన్ మరి ఎఫ్ టి ఎల్ గుర్తించి కబ్జాలు చేసినటువంటి వాటిపై చర్యలు తీసుకోవాలని నాలాలపై కబ్జాలు చేసిన వారిని చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మేడిపల్లి మండలంలో ఉన్న వక్స్ బోర్డ్ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని. ఆయన డిమాండ్ చేశారు. మండలంలో అనేక పార్క్ స్థలములు కబ్జాకి గురి అయ్యాయని వాటిని వెంటనే గుర్తించి ప్రజాప్రయోజనాలకు ఉపయోగించాలని కోరారు. సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్.బాలమల్లేష్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని మరియు రాష్ట్రంలో బిసి కులగణను సర్వే చేయాలని జంట కార్పొరేషన్లలో మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మేడ్చల్ జిల్లా కార్యదర్శి డి జి సాయిల్ గౌడ్ సహాయ కార్యదర్శి ఉమా మహేష్, డి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఏసురత్నం,జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ దశరథ, రచ్చ కిషన్, తోటపల్లి శంకర్, ఎస్ వెంకరెడ్డి, జిల్లా ఎఐటిసి అధ్యక్షులు వి శ్రీనివాస్,ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, మండల కార్యదర్శిలు లొట్టి ఈశ్వర్, టీ యాదయ్య, బాచుపల్లి శ్రీనివాస్, డి.జి నరేంద్ర ప్రసాద్, జె రాములు గౌడ్, జైచంద్ర, సిపిఐ పార్టీ మండల నాయకులు వి.బి బాలరాజ్, దండు రమేష్, బాపరాజు, సిహెచ్ మాధవి, కే ప్రమీల, కే మహాలక్ష్మి, రొయ్యల గిరిజ, యూసుఫ్ బాబా, వి. స్వరూప, జి నాగరాజు, ఎండి అన్వర్, దండు మదర్, ఇస్తారి, సోమరాజు, ఏం కనకయ్య, పి ఆండాలు, సైదమ్మ, జ్యోతి, మహేశ్వరి, కమలమ్మ, రాజమ్మ, లక్ష్మమ్మ, భారతి, రమ, నాగమణి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ విప్ అడ్లూరి పై అనుచిత వాక్యలు సరికావు

**- అన్ని వర్గాలను సమానంగా చూసేది కేవలం కాంగ్రెస్ పార్టీ. యూత్ అధ్యక్షులు పూదారి రమేష్**

**- అనునిత్యం ప్రజల మధ్యలో ఉండే మా నాయకున్ని తిట్టాడన్ని సహించంభోము. మెరుగు మురళి**

వెల్గటూర్ అక్టోబర్ 30(నిజం చెపుతాం )ప్రభుత్వ విప్ అడ్లూరి గురించి తప్పుగా మాట్లాడడన్ని కాండీస్తున్నాం. కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీ మీద ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మీద అనుచిత వాక్యలు చేస్తున్నారు. కాని మా నాయకుడు మాత్రం సీనియర్, జూనియర్ అనే తేడాలేకుండా పని చేస్తున్నాడు. ప్రతి రోజు ఎదో ఫోగ్రామ్ మీద ఊరు, ఊరు తిరుగుతూ ప్రజల సాధక బాధకలను చూస్తూ నిత్యం ప్రజల మధ్యలో ఉంటున్న మా నాయకుని మీద ఈ విదంగా మాట్లాడడం సరికాదన్నారు.మా నాయకుడు అన్ని వర్గాలను సమానంగా చూస్తున్నప్పటికి మా కాంగ్రెస్ పార్టీలో విభేదాలు తీసుకురావడం సరికాదు. అన్ని వర్గాలను సమాన భావం తో చూస్తున్న మా నాయకుడి పై పలు మధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేయడాన్ని మేము కాండీస్తున్నాం. ఈ మధ్యకాలంలో కొందరు కావాలని మా ఎం.ఎల్.ఏ. పై కుట్రలు చేస్తున్నారు. ప్రతి కార్యకర్తకు గాని, ప్రజలకు గాని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యకు పరిస్కారం చూపిస్తున్నారు. మా నాయకుడి పై ఎలాంటి అనుచిత వాక్యాలు చేసిన ఈక ముందు సహించబోము అని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, మండల యూత్ అధ్యక్షులు పూదారి రమేష్, తాజా మాజీ సర్పంచ్ మెరుగు మురళి, సందీప్ రెడ్డి, మెరుగు నరేష్, బందెల ఉదయ్, గంద్ర శ్రీకాంత్ రావు,గాజుల విజయ్, గెల్లు శ్రీను, ఎనగుందుల నరేష్,గుమ్మల వెంకటేష్, దావుల శేశి, మార్కెట్ కమిటి డైరెక్టర్లు, హరీష్, శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు



# ఖమ్మం-వరంగల్-నల్గొండ ఉపాధ్యాయ ఎన్నికలు

**- ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి ని మరోసారి గెలిపించుకుందాం**

**- టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి పిలుపు**

మధిర. అక్టోబర్ 30. నిజం చెపుతా%శీ%టీఎస్ యుటిఎఫ్ మధిర డివిజన్ ఆధ్వర్యం లో బుధవారం జరిగిన పర్యటన లో ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి మాట్లాడుతూ ఖమ్మం నల్గొండ వరంగల్ ఉపాధ్యాయ ఎం.ఎల్.సి ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డి ని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని.ప్రజా ప్రతినిధిగా సాధారణ జీవితం, మాటల్లో ప్రవర్తనలో నిబద్ధత, నిజాయితీ కలిగిన ఉన్నత వ్యక్తిత్వం, 2019 ఎన్నికల ప్రచారంలో ఏమి చెప్పారో ఈ ఐదున్నర సంవత్సరాలు ఆచరించారు. శాసనమండలి సమయాన్ని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకున్న ప్రజాప్రతినిధి. నిస్వార్థం, నిబద్ధతతో పనిచేయటమే వారికున్న నిరంతర ఆలోచన అని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల పక్షపాతిగా పేద విద్యార్థుల అభ్యున్నతి కోసం ఎన్నో సమస్యలపై శాసనమండల్లో తన గళం విప్పి పరిష్కారం కాని సమయంలో పోరాటమే శరణ్యమని నమ్మిన వ్యక్తి అలుగుబెల్లి నర్సిరెడ్డి. వారి విజయాన్ని కాంక్షిస్తూ మధిర పట్టణం, మండలంలోని ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కాలేజీలు,మైనార్టీ,బి సి, సోషల్ వెల్ఫేర్ గురుకుల స్కూల్స్,కాలేజ్ లలో మాస్ క్యాంపెయిన్ చేశారు. ఎమ్మెల్సీ ఓటు నమోదు కోసం నవంబర్ ఆరో తేదీ చివరి తేదీ అయినందున తప్పక ఓటును నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లో ,టీఎస్ యుటిఎఫ్ మధిర మండల ప్రధాన కార్యదర్శి ఈ వీరయ్య, బోనకల్ మండల ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, కోశాధికారి బి చెన్నయ్య, కార్యదర్శులు మల్ల రాజు, లాల్ అహ్మద్,డి భాస్కరరావు, మధిర ప్రిన్సిపల్ గులాం అఫ్జల్, కె రమేష్, వై విజయ్ (చిన్ని), మహేంద్ర కుమార్, సంతోష్, సుధాకర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, కాలేజీ లెక్చలర్స్ లు పాల్గొన్నారు,




## విప్లవ సానుభూతిపరుడు బయ్యా వెంకన్నకు జోహార్లు

**- భౌతికాయాన్ని సందర్శించి నివాళులు అర్పిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు**

**- గొర్రెపాటి రమేష్ మండల కార్యదర్శి**

**- వీరస్వామి బ్రహ్మచారి అమ్మోజు దశరథ పట్టాభి రామకృష్ణ వెంకన్న**



తిరుమలాయపాలెం అక్టోబర్ 30 నిజం చెప్పుతం న్యూస్తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సానుభూతిపరుడు బయ్య వెంకన్న ఈరోజు గుండెపోటుతో మరణించడం జరిగింది ఆయన భౌతికాయాన్ని సందర్శించి నివాళులర్పిస్తున్న న్యూడెమోక్రసీ శ్రేణులు ఈ సందర్భంగా మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ నివాళులర్పించి మాట్లాడుతూ గ్రామంలో నాటి భూస్వామి దొర పెత్తందారి జయసింహారెడ్డి ఆగడాలకు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు జరిగాయి. ఆ ఉద్యమాలలో క్రియాశీలకంగా పని చేసినటువంటి వ్యక్తి భయ్యా వెంకన్న అని వారు అన్నారు నాటినుండి నేటి వరకు విప్లవ సానుభూతిపరుడుగా ఉంటూ గ్రామంలో జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ నిలబడిన వ్యక్తి అని అటువంటి వ్యక్తి చనిపోవడం బీరోలు గ్రామానికి తీవ్ర నష్టమని వారు అన్నారు సారా ఉద్యమంలో మరియు పేదలకు ఇళ్ల స్థలాల కొరకు జరిగిన పోరాటంలో వెంకన్న నాటి ఉద్యమ సహచరులు గాదే మాధవరెడ్డి తో అడుగులో అడుగు వేస్తూ జరిగిన న్యూడెమోక్రసీ పోరాటంలో చాలా క్రియాశీలకంగా పని చేసినటువంటి వ్యక్తి అని వారు అన్నారు వెంకన్న మరణం విప్లవ శ్రేణులకు మరీ ముఖ్యంగా గ్రామానికి తీవ్ర నష్టంగా అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి, అమ్మోజు బ్రహ్మచారి, పట్టాభి, దశరథ,రామకృష్ణ,వెంకన్న తదితరులు నివాళులర్పించడం జరిగింది,

## పాల్వంచ పెద్దతల్లి అమ్మవారిని వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కుటుంబ సమేతంగ దర్శించుకున్నారు



అక్టోబర్ 30(నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధివైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ భద్రాద్రి కొత్తంగూడెం,పాల్వంచ పెద్దమ్మ తల్లి అమ్మవారిదేవస్థానం పాల్వంచ పట్టణంలో ప్రసిద్ధి గాంచిన పెద్దమ్మ తల్లి అమ్మవారిని కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణంలో ప్రసిద్ధిగాంచిన పెద్దమ్మతల్లి దేవస్థానం నందు తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి,ఈ రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర అభివృద్ధికి ఈ తల్లి అనుగ్రహం ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## అర్హులైన ప్రజలకు పీఎం విజిపి లోన్స్ బ్యాంకు వారు విడుదల చేయాలి



తల్లాడ అక్టోబర్ 30 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం లో ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ గారిని మర్యాదపూర్వకముగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమము మరియు జాతీయ పశు పోషణ పథకం కింద అర్హులైన ప్రజలకు బ్యాంకుల ద్వారా రుణములు మంజూరు చేయాలని ఇవి సబ్సిడీతో కూడుకున్న పథకములని సభ్యులు వివరించడం జరిగినది ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరు అని తెలియజేస్తూ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ గారికి వినతి పత్రాన్ని ఇవ్వటం జరిగినది యొక్క హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ బొడ్డపాటి దాసు హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ స్టేట్ అధ్యక్షురాలు శ్రీమతి ఎనుముల రుక్మిణి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ చిన్న ఏసు తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంచు కిరణ్ కుమార్ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదురు కృష్ణవేణి తల్లాడ మండల అధ్యక్షులు గంజాయి కుమారి తదితరులు పాల్గొని ఈ యొక్క కార్యక్రమము విజయవంతం చేయడం జరిగినది